
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్

బుధవారం 9, ఆగస్టు 2017, పేజీలు 20



కోయిలకొండ ఇంటింటి సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

ఇంటింటి సర్వే.. ఘరూ

● పూర్తయిన రెవెన్యూ రికార్డుల పరిశీలన

● 3,18,920 మంది పట్టాదారులు.. 10,85,995 మంది సాగుదార్లు
● 1,32,000 తప్పుల గుర్తింపు ● సర్వే నంబర్‌కు.. భూములకు లేని పొంతన
● సర్వేతో కొలిక్కి రానున్న ప్యూరిఫికేషన్ ప్రక్రియ
● రైతులు, ప్రభుత్వ రికార్డులకు తేడాలొస్తే భూముల కొలత
● సర్వే సందర్భంగా రైతులు ఇళ్ల వద్ద ఉండాలి
● ప్రజలు చైతన్యం అయితేనే ప్రక్రియ విజయవంతం

10



సర్వే చేశాక ఇళ్లకు అంటించే స్టిక్కర్లు ఇవే..



భూ వివాదాల్లేని పల్లెలను తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా జిల్లాలో చేపట్టిన రెవెన్యూ సర్వే కొలిక్కి వస్తోంది. రికార్డుల పరిశీలన ప్రక్రియ ఇప్పటికే ముగియగా, తాజాగా ఇంటింటి సర్వేను మొదలుపెట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన చేపట్టాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి ముందే కలెక్టర్ రొనాల్డ్ రోస్ చొరవతో జిల్లాలో రికార్డుల ప్యూరిఫికేషన్ ప్రక్రియ మొదలైన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు జిల్లాలో అన్ని గ్రామాల రెవెన్యూ రికార్డుల్లో తప్పొప్పులను గుర్తించారు. ఖాస్రా, పహణీ రికార్డుల మధ్య తేడాలను పసిగట్టారు. సర్వే నెంబర్ల వారీగా భూముల వివరాలు నమోదు చేసుకొని, వాటి ఆధారంగా ఇంటింటి సర్వేను చేపట్టారు. ఈ సర్వే పూర్తయ్యాక వివాదాలు లేని భూములున్న రైతులకు ఈ-పాసు పుస్తకాలను అందించనున్నారు.

- మహబూబ్‌నగర్, కలెక్టరేట్



ఎరువుల డీలర్‌కు పీఓఎస్ మిషన్ ను అందిస్తున్న జేసీ శివకుమార్‌నాయుడు,డీఏఓ(పాత చిత్రం)

ఇక పీఓఎస్ ఉంటేనే.. ఎరువులు

● ఆ యంత్రం ఉన్న వారికే సరుకు ఇవ్వనున్న కంపెనీలు
● 31లోగా అమలు చేయాలి: కేంద్రం
● తద్వారా రైతులకు నేరుగా రాయితీ
● జిల్లాలో 145 మంది డీలర్లు
● 92 మందికి యంత్రాలు అందించిన క్రిభ్‌కో కంపెనీ

ఇక నుంచి ఎరువులు కావాలంటే రైతులు పీఓఎస్(పాయింట్ ఆఫ్ సేల్) మిషన్ కు ఆధార్, కిసాన్ క్రెడిట్ కార్డు నంబర్లను అనుసంధానం చేసుకోవాలి. ఈ విధానాన్ని అమలు చేసే డీలర్లకే కంపెనీలు ఎరువులను సరఫరా చేయనున్నాయి. దీనిని అమలు చేసేందుకు ఆగస్టు 31ని కేంద్రం డెడ్‌లైన్ గా విధించింది. ఈ విధానం వల్ల రైతులు నేరుగా రాయితీ(డీబీటీ) ప్రయోజనాన్ని పొందడంతో పాటు ఎరువుల అమ్మకాల్లో అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది.

- పాలమూరు

3



విలేకరులతో మాట్లాడుతున్న డీకే అరుణ

పాలమూరు అంటే పక్షపాతం ఎందుకు?

● భూసేకరణలో రాష్ట్రమంతా ఒకే రేటివ్వాలి
● రైతులు కోర్టులకు వెళ్తే కాంగ్రెస్‌ను నిందించడం సిగ్గుమాలిన చర్య
● ముఖ్యమంత్రి, మంత్రి కేటీఆర్‌ల భాష అభ్యంతరకరం
● గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ ధ్వజం

3



జడ్చర్ల మండలం పోలేపల్లి రంగనాయక చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

ఒండ్రుమట్టి తరలింపుపై విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

● అనుమతి లేకుండా ఎలా తరలిస్తారని ఈఈ ఆగ్రహం
● జడ్చర్ల మండలం పోలేపల్లి రంగనాయక చెరువును పరిశీలించిన అధికారులు

3

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

చట్టాలపై అవగాహన కల్పిస్తాం

● స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజియన్ ఆర్గనైజర్ రాజ్యలక్ష్మి



మహబూబ్‌నగర్ టౌన్ : వృద్ధుల చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి నియోజక వర్గంలో సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని, ఈ సదస్సులకు న్యాయసేవా సంస్థ సభ్యులను ఆహ్వానించనున్నామని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజియన్ ఆర్గనైజర్ రాజ్యలక్ష్మి పేర్కొంటున్నారు. వృద్ధుల చట్టాల అవగాహన సదస్సులో పాల్గొనేందుకు జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆమె స్థానిక స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు..

పాలమూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటివరకు ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు విలీనమయ్యాయి..?

అద్దె భవనాల్లో కొనసాగుతూ తక్కువ చిన్నారులున్న జిల్లాలోని 10 అంగన్ వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేసినట్లు అధికారులు చెప్పారు. ఈ ప్రక్రియ తాను పదవిలోకి రాకముందుకే పూర్తయ్యింది. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం 10 కేంద్రాలు విలీనం అయ్యాయి.

ఆర్‌ఓ విధులు, బాధ్యతలు ఏమిటి..?

ఇంతవరకు ప్రభుత్వం నుంచి విధులు, బాధ్యతల గురించి ఎలాంటి వివరాలు అందలేదు. బాధ్యతల వివరాలు వచ్చిన తర్వాత మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని అంగన్ వాడీ కేంద్రాలు సమర్ధవంతంగా పని చేసేలా చర్యలు తీసుకుంటాం.

అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును ఎలా సమీక్షిస్తుంటారు..?

అంగన్ వాడీ కేంద్రాలు బాగా పని చేసేందుకు కృషి చేస్తూనే ఆకస్మికంగా విజిట్ చేస్తుంటాం. కార్యకర్తలు పని చేయడం లేదని ఫిర్యాదులు వస్తే చర్యలకు పైఅధికారులకు సిఫారసు చేస్తాం.

రెండు జిల్లాల బాధ్యతలు ఎలా నిర్వర్థిస్తున్నారు..?

మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల బాధ్యతలు ఉండడం వల్ల ఒక వారం ఒక జిల్లాతో, ఇంకో వారం ఇంకో జిల్లాలో పర్యటిస్తూ అంగన్ వాడీ కేంద్రాలు బాగా పని చేసేందుకు అధికారులతో రెగ్యులర్‌గా సమావేశం నిర్వహిస్తున్నాం.

ప్రస్తుతం ఓ మోస్తరు గ్రామాల్లోనూ ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి.. దానికి కారణం తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య అని అధికారులు చెప్పున్నారు.. కానీ ఓ మారుమూల గిరిజన తండాలో మాత్రం సర్కారు బడి అత్యద్భుతంగా కొనసాగుతోంది.. ఇద్దరు ఉపాధ్యాయులు, ఐదు తరగతి గదులు, 48 మంది విద్యార్థులతో కళకళలాడుతోంది.. అదే కొత్తపల్లి తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల..

ఆ బడి ఆదర్శం



కొత్తపల్లి తండా ప్రాథమిక పాఠశాల

- కొత్తపల్లి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బెస్ట్
- తరగతి గది గోడలపై అక్షర మాలలు, జాతీయ నేతల చిత్రాలు
- ఉపాధ్యాయుల కృషిని అభినందిస్తున్న గ్రామస్థులు

ఉద్యోగపర్వం

నారాయణపేట : మండలంలోని శేర్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల కొత్తపల్లి తండాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అందరిని ఆకట్టుకుంటోంది. 2000 సంవత్సరంలో ప్రారంభమైన ఈ పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యాబోధన కొనసాగుతోంది. ప్రధానోపాధ్యాయుడిగా శేర్‌కృష్ణారెడ్డి, ఉపాధ్యయుడిగా ప్రకాష్ పని చేస్తుండగా, మొత్తం 48 మంది విద్యార్థులు ఉన్నారు. ఎంఎల్‌ఓగా పనిచేసిన శేర్‌కృష్ణారెడ్డి 2009 ఆగస్టులో బదిలీపై ఇక్కడికి వచ్చారు. అప్పట్లో పాఠశాలకు ఒకటే తరగతి గది ఉండగా, 2011-12 విద్యా సంవత్సరంలో అదనపు తరగతి గదులు మంజూరు చేయించుకున్నారు. భూమి విషయంలో తగాదాలు ఉండడంతో గ్రామపెద్దలతో కూర్చొని సమస్యను పరిష్కరింపజేసుకున్నారు. భూ యజమాని బిక్షానాయక్, ఎస్ఎంసీ చైర్మన్ తుల్జానాయక్‌లు కలిసి సంయుక్తంగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.4.50లక్షల వ్యయంతో అదనపు గదులు నిర్మించారు. అప్పటి ఎంపీడీఓ రమేష్ చొరవతో ప్రహరీ నిర్మాణానికి రూ.80వేలు మంజూరు కాగా, మాజీ సర్పంచ్ ఉమాపతి నాయక్ సమక్షంలో పూర్తి చేశారు. పాఠశాలను ప్రత్యేకంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో హెచ్ ఎం ఎంతో కృషి చేస్తూ తన సొంతంగా రూ.30వేలు వెచ్చించి కార్యాలయ గదిని నిర్మించారు. ఇందుకు శేర్నపల్లి సర్పంచ్ అంజలిరాములు, శాసన్ పల్లి సర్పంచ్ కుమారుడు భగవంతు సహకరించారు. స్కూల్ గ్రాంట్స్‌తో ఏటేటా తరగతి గదుల గోడలకు జాతీయ నాయకుల బొమ్మలు, అక్షర పదాలు, గణితం అంకెలు వేయించారు. వివిధ రకాల పబ్లిషర్స్ ముద్రించిన తెలుగు, ఆంగ్లం పుస్తకాలు అందుబాటులో ఉంచారు. ప్రతి ఏటా విద్యార్థులను క్రమం తప్పకుండా విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్తుంటారు.



పాఠశాల ప్రహరీపై వేసిన అంకెలు, వివిధ రకాల పండ్ల చిత్రాలు

విద్యా సంవత్సరం ఆరంభం నుంచి పొదుపు పుస్తకం, పిల్లలకు సంబంధించిన గల్లాబుడ్డిని నిర్వహించి ఆ డబ్బులతోనే విహార యాత్రలకు వెళ్తుంటారు. సూక్తులు, పలు అవసరమైన అంశాలను సేకరించి పుస్తక రూపంలో విద్యార్థులు భద్రపరుచుకుంటారు. పాఠశాల ఆవరణలో రెండు మరుగుదొడ్లు, మూత్రశాలలు ఉన్నాయి. క్రమం తప్పకుండా విద్యార్థులు స్వచ్ఛ భారత్ నిర్వహిస్తుంటారు. పర్యావరణ పరిరక్షణతో భాగంగా మొక్కలు పెంచుతున్నారు.

తెలుగు పద్యాలు కంఠస్థం..



తెలుగు పద్యాలు కంఠస్థంగా చెప్పేలా మా ఉపాధ్యాయులు తీర్చిదిద్దారు. పాఠశాలలో చురుకుగా ఉంటూ శ్రద్ధగా చదివి 80శాతం మార్కులు సాధిస్తూ ప్రతిభ చాటుతున్నా.

● శాంతాబాయి, 5వ తరగతి విద్యార్థిని

చక్కగా రాయగల్గుతున్నా..



మా సారోళ్ల సహకారంతో చక్కగా రాయగల్గుతున్నా. గుండ్రటి అక్షరాలను రాయడంతో పాటు చక్కగా చదువుతున్నా. అన్నింటికి మంచి ఇక్కడ క్రమశిక్షణ బాగా అలవర్చుకున్నా.

● భాస్కర్, 5వ తరగతి విద్యార్థి

చదువు లేకనే వెనుకబాటు తనం..



చదువుకోలేకపోవడం వల్లే వెనుకబాటు తనం ఉంది. ప్రభుత్వ పాఠశాలలను మరింతగా బలోపేతం చేయాలి. ప్రభుత్వం చదువుకు మొదటి ప్రాధాన్యం ఇస్తేనే సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతోంది. ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థుల తోడ్పాటు, సిబ్బంది, విద్యార్థుల కృషి ఎంతో ఉంది.

● శేర్‌కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, కొత్తపల్లి తండా

లీడర్ వాయిస్

సర్వీస్ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలి

● టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ సలీం

గండీడ్ : ప్రభుత్వం వెంటనే సర్వీస్‌రూల్స్‌ను అమలు చేసి దసరా సెలవుల్లో ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ సలీం డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఆయన మాటల్లోనే.. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వెంటనే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు డీఎస్సీని వెంటనే ప్రకటించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయి మౌలిక వసతులు లేక విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటి వాటిని దృష్టిలో ఉంచుకొని ప్రతి పాఠశాలలో తక్షణమే మౌలిక వసతులను కల్పించాలి. ఈపీఆర్‌సీ కమిటీని వెంటనే నియమించి ప్రక్రియ ప్రారంభించాలి. అదేవిధంగా ప్రతి జిల్లా కేంద్రంలో హెల్త్ కార్డులను ఉపయోగించుకునేలా సెంటర్లను ఏర్పాటు చేసినట్లైతే స్థానికంగానే ఉపాధ్యాయులకు ఎంతో మేలు కలుగుతుంది. ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా ఇంకా పలు తరగతులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు పెండింగ్‌లో ఉన్నాయి. అన్ని తరగతుల పాఠ్య పుస్తకాలను పూర్తి స్థాయిలో వెంటనే పాఠశాలలకు అందించాలి.



ఎండీ సలీం

మతసామరస్యానికి నిదర్శనం వడెన్న దర్గా

ఆధ్యాత్మికం

కోయిలకొండ రూరల్ : వడెన్న అంటే వరాలు ఇచ్చే దేవుడని భక్తుల నమ్మకం. కోయిలకొండ మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సాహెద్‌షా అబ్దుల్ రహమాన్ ఉషెన్ని చిత్తుతి రహతుల అలాహే(వడెన్న) దర్గా ఎంతో మహిమలతో కొలువై ఉన్నది. దర్గా విశేషాలు ముజావార్ పాషా మాటల్లోనే.. భక్తులు కోరికలను నెరవేరుస్తూ 600 సంవత్సరాల కాలం నుంచి మతసామరస్యానికి నిదర్శనంగా కల్గి ఉందీ దర్గా. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తూ ప్రతి గురు, ఆదివారాల్లో ఇక్కడ కందురులు చేస్తుంటారు. వడెన్న దర్గాకు వచ్చే భక్తులు చక్కెర, బెల్లం వంటి వాటితో తమ మొక్కులను చెల్లించుకుంటారు. తమ కోరికలు నేరవేరుతే దర్గాలో పెద్దఎత్తున కందుర్లు చేయడం ఆనవాయితీగా వస్తోంది. వడెన్న దర్గాలో ఉన్న రాయికి మహిమలు ఉన్నాయని భక్తుల నమ్మకం. తమ కోరికలు నెరవేరాలని ఆ రాయిని రెండు చేతివేళ్లతో పైకి లేపి తమ భక్తిని చాటుతుంటారు. ఈ ప్రాంతం పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉండడం వల్ల మతిస్థిమితం లేని వారు ఇక్కడ రెండు మూడు రోజులు గడిపితే మంచి జరుగుతుందని భక్తుల ప్రగాడ నమ్మకం. వడెన్న దర్గాను దర్శించుకోవడానికి ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారు. వడెన్నను నమ్మకున్న వారికి అంతా మంచిగా దీవిస్తాడని నమ్మకం. కుటుంబ పరంగా మనశ్శాంతి లేని వారు ఇక్కడికి రావడం వల్ల తిరిగి సంతోషంగా వెళ్తుంటారు.

● ఎంతో మహిమలు కలిగిన వడెన్న దర్గాను దర్శించుకోవడానికి ఇరాక్ దేశ రాజావంశీయులైన అక్కడి దర్గాల పీఠాధిపతులు ఇక్కడికి వస్తుంటారు. అలాగే హజ్‌మీర్ దర్గా పీఠాధిపతి కూడా వచ్చి దర్శించుకున్నారు. వడెన్న దర్గాలో ప్రతి ఏటా గంధోత్సవాన్ని కోయిలకొండ గ్రామానికి చెందిన సాహెద్ షమీం ఇంటి నుంచి వైభవంగా నిర్వహిస్తుంటాం. ఈ గంధోత్సవం రోజున మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అబ్దుల్‌ఖాదర్ దర్గా నుంచి ప్రత్యేకంగా గంధాన్ని కోయిలకొండ మండల కేంద్రానికి రావడం ఆనవాయితీ. ఈ వేడుకలలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన హిందూ, ముస్లింలు కలిసి వడెన్న దర్గాలో ప్రత్యేక పూజలు చేస్తుంటారు.



కోయిలకొండ సమీపంలో కొలువైన వడెన్న దర్గా



ముజావార్ పాషా

పాలమూరుకు మరో

కృషి విజ్ఞాన కేంద్రం

- మక్తల్‌లో ఏర్పాటు చేసేందుకు నేడు స్థల పరిశీలన
- రెండు చోట్ల 50 ఎకరాలు గుర్తింపు
- కేటాయింపు జరిగాక కేంద్రానికి నివేదిక
- పీవీ నర్సింహారావు వెటర్నటీ వర్సిటీ ప్రిన్సిపాల్ వెంకట్‌రమణ

పాలమూరు యూనివర్సిటీ: వెనుకబడిన, కరువు జిల్లా అయిన జిల్లాకు కేంద్ర ప్రభుత్వం మరో కృషి విజ్ఞాన కేంద్రం మంజూరైంది. దానిని మక్తల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్నట్లు పీవీ నర్సింహారావు వెటర్నటీ వర్సిటీ ప్రిన్సిపాల్ వెంకట్‌రమణ తెలిపారు. ఈ కేంద్రం ఏర్పాటుకు ఈ నెల 3న నారాయణపేట సబ్ కలెక్టర్‌తో కలిసి రెండు చోట్ల 50 ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ రెండు చోట్ల ఏ భూమి కేవీకే (కృషి విజ్ఞాన కేంద్రం)కు అనుకూలంగా ఉంటుందో పరిశీలన చేసేందుకు పీవీ నర్సింహారావు తెలంగాణ వెటర్నటి యూనివర్సిటీ డైరెక్టర్‌లు, డీసీ బుధవారం మక్తల్‌కు రానున్నట్లు చెప్పారు. సబ్ కలెక్టర్‌తో కలిసి భూమి కేటాయింపు జరిగాక కేంద్రానికి నివేదిక ఇస్తామని అన్నారు. అనంతరం కేంద్రం నుంచి ప్రత్యేక బృందం వచ్చి ఈ 50 ఎకరాల్లో భవన నిర్మాణాలు, నీళ్లు, భూమి నాణ్యత, సాంద్రత ఇతర భూ పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. అన్ని అనుకూలంగా ఉంటే త్వరలోనే కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా రైతులకు అవగాహన కల్పించే పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కేంద్రంలో వ్యవసాయం, మత్స్య, పశు పరిశోధన వంటి తదితర విభాగాలకు ప్రత్యేక సైంటిస్టులు పనిచేస్తారని చెప్పారు.

పీఓఎస్ ఉంటేనే ఎరువులు

- ఆ యంత్రం ఉన్న వారికే సరుకు ఇవ్వనున్న కంపెనీలు
- 31లోగా అమలు చేయాలి: కేంద్రం
- తద్వారా రైతులకు నేరుగా రాయితీ
- జిల్లాలో 145 మంది డీలర్లు
- 92 మందికి యంత్రాలు అందించిన క్రిభ్‌కో కంపెనీ



పీఓఎస్ మిషన్ (పాత చిత్రం)

పాలమూరు: పీఓఎస్(పాయింట్ ఆఫ్ సేల్) మిషన్లు ఉన్న వారికే ఎరువులను పంపిణీ చేసే అవకాశం దక్కనుంది. రాయితీ(డీబీటీ) అమలు కావాలంటే విక్రయదారుడి దగ్గర ఈ యంత్రం ఉండాలి. జిల్లాలో 145 మంది ఎరువుల డీలర్లు ఉన్నారు. యంత్రాలు లేవనే సాకుతో 53 మంది డీబీడీకి సహకరించడం లేదు. ఈ యంత్రాలను దుకాణాదారులకు అందజేయాల్సిన బాధ్యత జిల్లాలో క్రిభ్‌కో కంపెనీకి అప్పగించారు. మొబైల్ సెటిలైజ్‌డ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఎం.ఎస్.ఎం.ఎస్)ఉన్న వారికే పీఓఎస్ మిషన్ ను ఇస్తామని కంపెనీ ప్రతినిధి 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఎరువుల దుకాణదారుడు గుర్తింపుకార్డు, పాన్ కార్డు, ఆధార్ నంబరు ఇస్తే ఎం.ఎస్.ఎం.ఎస్ ఇస్తామని చెప్పారు. మరోవైపు పీఓఎస్‌లోకి అవసరమైన సిమ్‌కార్డులు నేటికీ అందించలేదు. త్వరలోనే ఎయిర్‌టెల్ సిమ్‌లను పంపిణీ చేయనున్నామని వారు పేర్కొన్నారు. మరికొందరు ఎరువులు అమ్మేందుకు లైసెన్స పొందినప్పటికీ రెన్యూవల్ చేసుకోకపోడం, ఇతర నిబంధనల ప్రకారం అప్‌డేట్ కాకపోవడం వల్ల వారి ఎరువులు మిగిలిపోయే అవకాశం ఉంది.

పీఓఎస్‌తోనే డీబీటీ

ఎరువుల కంపెనీలకు కేంద్రం పాత విధానంలో రాయితీ ఇస్తోంది. కంపెనీలు హోల్‌సేల్ వ్యాపారులకు ఎరువులను సరఫరా చేస్తున్నాయి. ఆ వివరాలను రాష్ట్ర వ్యవసాయశాఖకు, కేంద్ర ఎరువుల శాఖకు అందిస్తున్నాయి. వాటిపై కేంద్రం భరించాల్సిన రాయితీని కంపెనీలకు విడుదల చేస్తున్నారు. రైతులకు అవసరమైన మేరకే కాకుండా ఇతర అవసరాలకూ ఎరువులను మళ్లిస్తున్నారని కేంద్రం గుర్తించింది. దాంతో పెద్ద ఎత్తున రాయితీ దుర్వినియోగమవుతోందని గ్రహించి, దానిని అడ్డుకునేందుకు డీబీటీ విధానాన్ని తెచ్చిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పీఓఎస్ విధానం వల్ల రైతుకు ఉన్న భూమి విస్తీర్ణం ఆధారంగా అమ్మిన ఎరువులు, అతను చెల్లించిన మొత్తం ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. ఈ సమాచారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన సెంట్రల్ సర్వర్‌కు వెళ్తుంది. రైతులు కానివారు ఎవరైన ఎరువులుకొంటే వెంటనే తెలిసిపోతుంది. ఇలా నమోదైన ఎరువులకే రాయితీని ఇవ్వనున్నారు.

3,22,230 మంది రైతులు

- జిల్లాలో చిన్న, సన్నకారు రైతులు రెండు లక్షల 60 వేల మంది, పెద్ద రైతులు 62 వేల మంది ఉన్నారు.
- ఖరీఫ్‌లో రెండు లక్షలా 45వేల హెక్టార్లలో (ఈ ఏడాది ఇప్పటి వరకు 2,60,753 హెక్టార్లలో సాగు చేశారు), రబీలో 56 వేల హెక్టార్లలో పంటలు సాగవుతాయి. రైతులంతా సాగు చేస్తే ఖరీఫ్‌లో లక్షా 5 వేల మెట్రిక్ టన్నులు, కొంత మంది చేయకుంటే 90 వేల మెట్రిక్ టన్నులు ఎరువులు అవసరం అవుతాయి. రబీలో 36 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులు వాడుతారు.

సబ్సిడీ ఇలా..

యూరియా(50 కేజీలు) బస్తా ధర రూ.700. అందులో సబ్సిడీ రూ.400 పోను రైతుకు రూ.300లకు ఇస్తారు. డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులపై రూ.200, యంఓపీపై రూ.250 సబ్సిడీ ఇస్తున్నారు.

నాలుగు రోజుల్లో సిమ్‌లు

ఇప్పటికే జిల్లాలోని 92 మందికి పీఓఎస్ మిషన్లు పంపిణీ చేశాం. గుర్తింపు ఉన్న మిగతా వారికీ తొందరలో మిషన్లు ఇస్తాం. మిషన్లు ఇచ్చిన వారికి ఎయిర్‌టెల్ సిమ్‌లను పంపిణీ చేస్తాం. సిగ్నల్స్ లేకుంటే వైఫై ద్వారా ఎరువులను అమ్మొచ్చు.

- నరేష్, క్రిభ్‌కో కంపెనీ మేనేజర్

పాలమూరు అంటే పక్షపాతం ఎందుకు?

- భూసేకరణలో రాష్ట్రమంతా ఒకే రేటివ్వాలి
- ముఖ్యమంత్రి, మంత్రి కేటీఆర్‌ల భాష అభ్యంతరకరం
- గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ ధ్వజం

మహబూబ్‌నగర్: భూసేకరణ, చేనేత రంగానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం పాలమూరుపై వివక్ష చూపుతుందని, ఈ ప్రాంతమంటే ముఖ్యమంత్రికి ఎందుకింత పక్షపాతమని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ ప్రశ్నించారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. భూసేకరణ విషయంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద నిర్వాసితులకు ఎకరాకు రూ.3.50 లక్షల నుంచి రూ.5.50 లక్షలు ఇస్తున్న ప్రభుత్వం మెదక్ జిల్లాలో చేపడుతున్న మల్లన్నసాగర్ నిర్వాసితులకు రూ.12.50 లక్షలు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. ఒకే రాష్ట్రంలో ఇంత తేడా ఎందుకని, అంతటా ఒకే రేటు నిర్ణయించి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. మూడేళ్లలో పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం పనులు ఆపేందుకు కాంగ్రెస్ కోర్టులకు వెళ్తుందని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. రైతులు కోర్టులకు వెళ్తే కాంగ్రెస్‌ను నిందించడం కన్నా సిగ్గుమాలిన చర్య మరోటి లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాతనే పెద్ద ఎత్తున కోర్టులకు వెళ్తున్నారని, కోర్టులు కూడా పలుమార్లు ప్రభుత్వానికి మొట్టికాయలు వేసినా తీరు మారడం లేదని దుయ్యబట్టారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకోడానికి ప్రతిపక్షాలపై నెపం వేయడం సరికాదన్నారు. చేనేత కార్మికులు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, నిధుల కేటాయింపులో మాత్రం వివక్ష చూపుతున్నారని అన్నారు. ఉమ్మడి పాలమూరులో ఆ రంగానికి ఈ మూడేళ్లలో ఎంత ఖర్చుచేశారో చెప్పాలన్నారు. సిరిసిల్ల చేనేతకు సమానంగా పాలమూరుకు నిధులు కేటాయించాలన్నారు. సిరిసిల్లలో పవర్‌లూమ్ ఉంటే.. పాలమూరు హ్యాండ్‌లూమ్ ఉన్నదని, అక్కడ రోజుకు 6-20 చీరలు నేస్తే ఇక్కడ రోజుకు ఒకే చీర నేస్తారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్ర వాళ్లను తిట్టిన మాదిరిగా, ఇప్పుడు కూడా తెలంగాణ నాయకులను తిట్టడం సరికాదన్నారు. సీఎం, ఆయన కుమారుడు కేటీఆర్ మాట్లాడే భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఇంకా ఉద్యమంలోనే ఉన్నానని భ్రమ పడుతున్నాడని దుయ్యబట్టారు. జూరాల ఎగువన కర్నాటక ఆనకట్టలు కడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందన్నారు. అక్కడ కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున కాంగ్రెస్ నేతలు వెళ్లి అడగాలనడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటు వేశారని, మీరు మోదీ వద్దకు వెళ్లి కర్నాటక ప్రభుత్వంతో ఎందుకు ఆపించే ప్రయత్నం చేయడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు ఒబేదుల్లా కొత్వాల్, డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, అనంత్ రెడ్డి, బెనహర్ పాల్గొన్నారు.

ఒండ్రుమట్టి తరలింపుపై విచారణ

- అనుమతి లేకుండా ఎలా తరలిస్తారని ఈఈ ఆగ్రహం
- పోలెపల్లి రంగనాయక చెరువును పరిశీలించిన అధికారులు

జడ్చర్ల: 'చెరువును చెరబడుతున్నారు' అన్న శీర్షికన ఆంధ్రజ్యోతిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పోలేపల్లి రంగనాయక చెరువు నుంచి ఒండ్రుమట్టి తరలింపుపై ఇరిగేషన్ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఇరిగేషన్‌శాఖ ఈఈ నర్సింగ్‌రావు చెరువును పరిశీలించి అనుమతులు లేకుండానే మట్టిని ఎలా తరలిస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టి కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తును ప్రభుత్వానికి పంపిస్తామని, అనుమతులు వచ్చాక నిబంధనల ప్రకారం తరలించాలని సూచించారు. గ్రామపంచాయతీ అనుమతితోనే తవ్వకాలకు ఇరిగేషన్ శాఖ అనుమతులు ఇస్తుందన్నారు. చెరువు పరిశీలనలో ఇరిగేషన్‌శాఖ జడ్చర్ల డీఈ రమేష్, ఏఈ భరత్‌సింహారెడ్డి, పీఆర్‌ఎల్ డీఈ దేవన్న, ఏఈలు శేఖర్, నరేందర్, గ్రామసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



పోలెపల్లిలో గ్రామసభను బహిష్కరిస్తున్న గ్రామస్థులు

గ్రామసభ బహిష్కరణ

జడ్చర్ల: మండలంలోని పోలెపల్లిలో రంగనాయకుల చెరువు నుంచి ఒండ్రుమట్టిని తరలించే విషయమై గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం నిర్వహించిన సభను గ్రామస్థులు బహిష్కరించారు. సభలో సర్పంచ్ ఒక వర్గంగా, కొందరు గ్రామస్థులు మరో వర్గంగా విడిపోయారు. పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ అధికారులు లేకుండా, సర్పంచ్ కేవలం తన వర్గీయులతో సభ నిర్వహించారంటూ గ్రామస్థులు పేర్కొన్నారు. ఒండ్రుమట్టిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం, రాయల్టీ కట్టిన అనంతరం తరలించాలని డిమాండ్ చేశారు. సభను బహిష్కరించిన వారిలో నాగోజీ, కాశీము, వెంకటయ్య, రామస్వామి, ప్రశాంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

హన్వాడ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు నారాయణమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల రిటైర్మెంట్, చనిపోతే గతం కంటే బెనిఫిట్స్ తగ్గాయని, ఈ విధానం వల్ల ఎంతో నష్టపోతున్నారని, వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కాశప్ప, కిష్యానాయక్, రవికుమార్, నారాయణ, మల్లేష్, మహేష్‌నాయక్, నరేందర్‌శర్మ, భాగ్యలక్ష్మి, సంపత్ కుమార్ ఉన్నారు.

- ఉన్న భూమి కంటే ఆన్ లైన్ లో ఎక్కువ నమోదు
- మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి
- అంతా సరిచేస్తున్నాం : తహసీల్దార్ జ్యోతి

మునిమోక్షంలో.. లెక్కతప్పింది



హన్వాడలోని తహసీల్దార్ కార్యాలయం



అన్నీ సరి చేస్తున్నాం..

మండలంలోని అన్ని గ్రామాల్లో భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. ఎక్కువ తక్కువ అయిన భూములను పరిశీలించి నిజమైన వారిని గుర్తించి సరి చేస్తున్నాం. ఈ రెండు మూడు రోజుల్లో మొత్తం పని పూర్తి చేస్తాం.

● జ్యోతి, తహసీల్దార్

హన్వాడ : మునిమోక్షం గ్రామ శివారులో 1,353 ఎకరాల భూమి ఉంది.. కానీ 2,432 ఎకరాలున్నట్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదైంది.. అంటే 1,079 ఎకరాల భూమి ఎక్కడిదనేది అర్థం కాని విషయం.. లెక్క కంటే ఎక్కువగా రికార్డుల్లో నమోదు చేసినట్లు స్పష్టమవుతోంది.. ఇది ఒక్క మునిమోక్షం సమస్యే కాదు, మండలంలోని ప్రతి గ్రామంలోనూ దాదాపు ఇదే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది.. ఇటీవల రైతు సమగ్ర సర్వే నిర్వహించినా సక్రమంగా లేకపోవడంతో 80 శాతం మాత్రమే పూర్తైందని అధికారులు చెప్పుకొచ్చారు. భూమిని వారసులకు విరాసత్ చేయాల్సి ఉంటుంది. చనిపోయిన వ్యక్తి పేరు మీద నుంచి తొలగించి ఆ కుటుంబంలోని వారసుల పేరు మీద చేయాలి. కానీ అదే భూమి ఇద్దరు పేర్ల మీద ఉండడంతో లెక్కల్లో తేడా వస్తున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని చోట్ల పరిస్థితులు వేరైనా సమస్య మాత్రం అదే. భూమి అమ్మిన వ్యక్తి, కొన్న వారి పేరు మీద చేయాల్సి ఉండగా, కొన్నిసార్లు ఇద్దరి పేర్ల మీద రికార్డుల్లో భూమి ఉండడంతో సమస్య ఎదురవుతుందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. మండలంలో ఏ గ్రామంలో చూసినా, ఏ సర్వే నెంబర్ చూసినా రికార్డుల్లో ఎక్కువ తక్కువ లెక్కలు కనిపిస్తున్నాయి. దీనివల్ల కొందరు నిజమైన లబ్ధిదారులు కూడా ఇబ్బందులు పడుతూ రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కొన్నిసార్లు వేల రూపాయలు సైతం ఖర్చు చేసుకుంటున్నారు. ఇదంతా ఏమిటని అడిగితే గతంలో పని చేసిన అధికారుల వల్ల ఇలా జరిగిందని, ప్రస్తుతం అన్ని సరి చేస్తున్నామని ప్రస్తుత సిబ్బంది చెప్పుకొస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలో నకిలీ పాసు పుస్తకాలతో రుణాలు పొంది భూములున్నట్లు కూడా సృష్టిస్తున్నారు. మునిమోక్షం, టంకర, సల్లోనిపల్లితో పాటు మరికొన్ని గ్రామాల్లో నకిలీ పాసు పుస్తకాలతో రుణాలు పొందిన విషయం ఇటీవల బయటపడడంతో జిల్లా కేంద్రంలోని ఓ బ్యాంకు అధికారులు పరిశీలించి పోలీసుల చేత కేసులు నమోదు చేయించారు. ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారులు భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

గండీడ్ : రాఖీ పౌర్ణమి సందర్భంగా మంగళవారం స్థానిక విశ్వభారతి కళాశాలలో టీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ నిర్వహించారు. విద్యార్థులు ఒకరికొకరు రక్షాబంధన్ చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో రాజునాయక్, శ్రీనివాస్, వేణు, మహేందర్, నవీన్ గౌడ్, కేశవులు, శివగౌడ్ తదితరులతో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

హన్వాడ మండల అధికారుల నంబర్లు

తహసీల్దార్	9000101448
ఎంపీడీఓ	8008901009
ఎస్సై	9490619630
విద్యుత్ శాఖ ఏఈ	9440813462
వ్యవసాయ శాఖ ఏఓ	7288894301
ఏఈ పీఆర్	9440296836
ఎంఈఓ	9441251313
ఆయుర్వేదిక్ డాక్టర్	9440770070
ఏపీఎం	8790990669
ఏపీఓ	7095504061
ఇరిగేషన్ ఏఈ	9494268002
వాటర్‌గ్రిడ్ ఏఈ	7995660183
ఆర్ఎంబీ ఏఈ	9440819271
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660181

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

నేడు గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవం

గండీడ్ : మండలంలోని మహ్మదాబాద్‌లో బుధవారం గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించనున్నట్లు సర్పంచ్ టి.యాదయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారని పేర్కొన్నారు.

బుద్దారంలో రెవెన్యూ సర్వే ప్రారంభం

బుద్దారం (హన్వాడ) : భూముల వివరాలను సమగ్రంగా తెలుసుకొని నమోదు చేసేందుకు ఇంటింటి సర్వేను రెవెన్యూ అధికారులు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో భూముల వివరాలు సేకరిస్తున్నట్లు తహసీల్దార్ జ్యోతి తెలిపారు. మంగళవారం బుద్దారం గ్రామంలో సమగ్ర సర్వేను ఆమె ప్రారంభించారు. గ్రామాల్లోనే ఉండి ప్రతి రైతుకు సంబంధించిన భూముల వివరాలను సేకరించాలని అధికారులకు ఆమె సూచించారు.

సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల ధర్నా

హన్వాడ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల ముందు విద్యార్థులు వేర్వేరుగా ధర్నా చేపట్టారు. పాఠశాలలో తాగునీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, మరుగుదొడ్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా చేసి విద్యాధికారికి వినతిపత్రం ఇచ్చారు. మండల అభివృద్ధి అధికారి ద్వారా ఈ సమస్యలు పరిష్కారమవుతాయని ఎంఈఓ సూచించడంతో ఎంపీడీఓ కార్యాలయం వద్దకు చేరుకొని అక్కడ ధర్నా చేసి అధికారి నటరాజ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు ప్రవీణ్, శ్రీనివాస్, నర్సింములు, గంగాధర్, ఆకాశ్ , అంజి, శ్రీను పాల్గొన్నారు.


ఎంపీడీఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు

రాజస్థాన్ కు నేడు గొర్రెల పరిశీలక బృందం

మహబూబ్‌నగర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందించాలనే సంకల్పంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాకు సంబంధించిన పశు సంవర్ధకశాఖ అధికారులు, సహకార సంఘం సభ్యుల బృందం బుధవారం రాజస్థాన్ కు బయలుదేరనుంది. ఈ బృందంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఏ రషీద్, డా.సదాశివానందస్వామి, గొర్రెల పెంపక సహకార సంఘం చైర్మన్ శాంతయ్య యాదవ్, పాలమూరు పుర మున్సిపల్‌కు చెందిన బండమీదిపల్లి కౌన్సిలర్ వి.లింగమయ్యయాదవ్ ఉన్నారు. ఈ బృందం రాజస్థాన్ లోని జోద్‌పూర్ జిల్లా పరిసర ప్రాంత గ్రామాలలో జరిగే సంతల్లో ఈ నెల 14వరకు (6 రోజులు) పర్యటించనున్నారు. రాజస్థాన్ లోని గొర్రెలను పరిశీలించి ఎంత ధరకు లభిస్తాయి, అక్కడ వాతావరణం తెలంగాణకు సరిపోతుందా లేదా అనే విషయాలు తెలుసుకోనున్నారు. పాలమూరు జిల్లాలో ఎంపికైన లబ్ధిదారులకు 25,000 గొర్రెలను పంపిణీ చేయాల్సి ఉండగా, 2,500 మాత్రమే పంపిణీ చేశారు. తమిళనాడులోని 5 జిల్లాలు, రాజస్థాన్ లోని ఒక జిల్లాలో పర్యటించి గొర్రెలు అన్ని విధాలా సరైనవని గుర్తించి తీసుకొస్తే మిగతా వారికి పంపిణీ చేసే అవకాశం ఉంది.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ, తహసీల్దార్‌కు వినతి



ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హన్వాడ : ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వారు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ చేపడుతామంటూ ప్రభుత్వాలు చెబుతూ కాలయాపన చేస్తున్నాయని మండిపడ్డారు. మాదిగ జాతికి అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలకు త్వరలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. గత నెల నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బొక్కి రాములు, అంజనేయులు, యాదయ్య, ఆటో రాములు, సురేందర్, ఆర్.అంజనేయులు, వెంకటేష్, చెన్నయ్య, రంగయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అయిజ చేనేత కార్మికుడికి సన్మానం



చేనేత కార్మికుడిని సన్మానిస్తున్న కేటీఆర్

అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా చేనేత ఉత్తమ కార్మికుడిగా ఎంపికైన రమేష్ చేనేత జౌళి శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా సన్మానం, ప్రశంసలు అందుకున్నారు. చేనేత చీరల తయారీలో నైపుణ్యం, రూపకల్పనలో కొత్తదనంతో కూడిన చీరలు తయారు చేయటంతో చేనేత ఉత్తమ కార్మికుడిగా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో చేనేత జౌళి శాఖ మంత్రి ఆయనను సన్మానించారు.

ఆలయాల సంప్రోక్షణ


ఆలయాన్ని శుద్ధి చేస్తున్న అర్చకులు

అలంపూర్: అలంపూర్‌లో ఆలయాలను అర్చకులు సంప్రోక్షణ చేశారు. సోమవారం రాత్రి చంద్రగ్రహణం ముగిసిన తర్వాత మంగళవారం ఉదయం ఐదవ శక్తిపీఠం శ్రీజోగుళాంబదేవి, బాలబ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలను అర్చకులు నీటితో సంప్రోక్షణ చేశారు. అనంతరం అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దైవదర్శన సౌకర్యం కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ, త్యాగరాజు శర్మ, ఆలయ సిబ్బంది శ్రీనివాసులు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బతుకులు మార్చండి

నాగర్‌కర్నూల్ అర్బన్: తెలంగాణ ప్రజల బతుకులను బంగారు మయం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము భరత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ భవనంలో నిర్వహించిన తాలూకా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నోరుతెరిస్తే బంగారు తెలంగాణ అంటూ ఉపన్యాసాలకు పరిమితం అవుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి గత ప్రభుత్వాల పాలనకు భిన్నంగా అభివృద్ధి సాధిస్తామని చెప్పి తీరా ఆచరణలో కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేక చేతులెత్తేశారని విమర్శించారు. కోటి ఎకరాలకు నీరందిస్తామని, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరిస్తామని, ఇంటికో ఉద్యోగం, పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూంలు, దళితులకు మూడెకరాల భూమి, హామీలను ఇచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇంత వరకూ సాధించింది ఏమీ లేదని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నేతలు చెన్నదాసు, పరమేష్, అర్జున్ , నరేష్ జానకిరామ్, ఊశన్న రాముడు, రమేష్, బాలస్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కంచిరావుపల్లి ఉపాధ్యాయుడికి సౌత్ ఇండియా సర్టిఫికెట్


రాములు

వనపర్తి: జిల్లా పరిధిలోని శ్రీరంగాపురం మండలం కంచిరావుపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాములుకి బెంగుళూరు రీజినల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ సౌత్ ఇండియా సర్టిఫికెట్ ఇచ్చినట్టు ఆయన ఒక ప్రకటనలో తెలిపాడు. బెంగుళూరులో ప్రతి ఏటా ఆంగ్ల ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరం ఉంటుందని, అయితే గత సంవత్సరం వనపర్తి జిల్లా నుంచి తానొక్కడే వెళ్లగా వారు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినందుకు గానూ తనకు ఈ అవార్డు వచ్చిందని ఆయన తెలిపారు. రాములుకు సర్టిఫికెట్ రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు అభినందనలు తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా

దేవేందర్ భుక్యా , రిలేషన్‌షిప్ మేనేజర్


మాట్లాడుతున్న రిలేషన్‌షిప్ మేనేజర్ దేవేందర్ భుక్యా

ఉండవల్లి : విద్యార్థుల భవిష్యత్తుపై భరోసా కల్పించడమే టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్‌నాలెడ్జ్) లక్ష్యమని టాస్క్ ఉమ్మడి జిల్లాల రిలేషన్‌షిప్ మేనేజర్ దేవేందర్ భుక్యా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలో విశ్వశాంతి డిగ్రీ కళాశాలలో టాస్క్‌పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 2014 తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన పుట్టి నుంచి టాస్క్ కార్యచరణ వేగవంతం చేసిందని ఇది రాష్ట్ర ప్రభుత్వ ఐటిఇఅండ్‌సీ మంత్రిత్వ శాఖ కేటీఆర్ మంత్రి పరిధిలో కార్యకలాపాలు సాగిస్తుందని అన్నారు. దీని ద్వారా డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదలుకుని బిటెక్, పీజీ పూర్తైన అన్ని స్థాయి విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగు పరుస్తుందని అన్నారు. ఉద్యోగ నియమకాల ఇంటర్వ్యూలో తలెత్తే సమస్యలు, కేరీర్ గైడెన్స్, లైఫ్ స్కిల్స్‌పై తర్ఫీదు ఇస్తుందని అన్నారు. దీని ద్వారా విద్యార్థులలో ఆలోచన శక్తి పెరుగుతుందని అన్నారు. టాస్క్ విద్యార్థులకు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు మధ్య వారధిగా ఉంటుందని అన్నారు. అనంతరం విశ్వశాంతి విద్యాసంస్థల కరస్పాండెంట్ మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ జోగుళాంబగద్వాల జిల్లాలో డిగ్రీ కాలేజీలలో టాస్క్‌లో సభ్యత్వం కలిగింది ఒక్క విశ్వశాంతి డిగ్రీ కళాశాల మాత్రమేనని, అన్నారు. టాస్క్ టీం ఇచ్చే 15రోజుల శిక్షణకు క్రమం తప్పకుండా హాజరై వాటిని అనుసరించి భవిష్యత్తుపై భరోసాను ఏర్పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రామిరెడ్డి, ప్రిన్సిపాల్ కోటేశ్వర్, సునీల్‌కరుణాకర్ ఉన్నారు.

గ్రామీణ వైద్యులను

దాడులతో భయపెట్టడం సరికాదు

- గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ
- వైద్య సేవలో గ్రామీణ వైద్యులే కీలకం
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్

గద్వాలటౌన్: గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలను దాడులతో భయపెట్టడం సరికాదని ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. తెలంగాణ గ్రామీణ వైద్య సేవకుల సంఘం గద్వాల జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీల సమావేశంలో ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడారు. గతంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గ్రామీణ వైద్యులకు తగిన శిక్షణ ఇచ్చి, ధృవపత్రాలు అందజేసేందుకు నిర్ణయం తీసుకున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలకు తగిన శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తపాలకృష్ణవేణి, జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు వి.బ్రహ్మారెడ్డి, తెలంగాణ మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మెన్ జి.నాగేంద్రగౌడు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునప్ప, తెలంగాణ గ్రామీణ, పట్టణ వైద్యుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రజినీకాంత్ రావుసూరే తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే గ్రామీణ వైద్యులకు శిక్షణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

గద్వాలటౌన్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే గ్రామీణ, పట్టణ వైద్యులకు తగిన శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీల జేఏసీ చైర్మెన్ వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గ్రామీణ, పట్టణ వైద్యుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్షరాస్యత పరంగా అత్యంత వెనుకబడి ఉన్న గద్వాల జిల్లాలో గ్రామీణ ప్రజలు వైద్య అవసరాల కోసం ఆర్ఎంపీ, పీఎంపీలపైనే ఆధారపడుతుండగా, ఇటీవల వారిపై అధికారులు దాడులకు దిగడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. పరిమితి దాటి రోగులకు కుట్లు వేయటం, ఆపరేషన్లు చేయటం వంటివి చేయడాన్ని తాము సమర్థించబోమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందించే వారికి శిక్షణ ఇచ్చి ప్రభుత్వ పరంగా ధృవపత్రాలు అందేలా కృషి చేస్తానన్నారు. సమావేశంలో తెలంగాణ గ్రామీణ పట్టణ వైద్యులు ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీఎండీ తాహేర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రజినికాంత్ రావుసూరే, ప్రధాన కార్యదర్శి మురళీశ్రీనివాస్, హుస్సేన్ , ఎస్‌టి శంకర్, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

గద్వాలఅర్బన్: రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జిల్లా జనరల్‌బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యిందని ఎద్దేవ చేశారు. ఉద్యోగ కార్మికుల హక్కుల అమలుకోసం పోరాడుతున్న కార్మికులు, ప్రజా సంఘాలపైన నిర్బంధం మోపి ప్రశ్నించే గొంతులను నొక్కింప చేస్తున్నారని అన్నారు. ఎక్కడ కార్మికులు, ప్రజలు సంఘటితంగా పోరాటాలు చేస్తారో అక్కడ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి స్కీం వర్కర్లను ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత ఉపాధి గ్యారంటీ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. వీటి అమలు కోసం సంఘటితంగా కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నర్సింహ, ఎల్ఐసి తారనాథ్, వేణు, లక్ష్మీ, రాములు, వెంకటేష్, అంజి, జయన్న, సత్యన్న, విజయ్, ఉప్పేరునర్సింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

వనపర్తి: ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ వర్కర్స్ మంగళవారం వనపర్తిలోని మరమ్మత్తు కేంద్రం ముందు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. విద్యుత్ శాఖలో పనిచేసే కార్మికులను రెగ్యులర్ చేసినట్లుగానే ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ వర్కర్లను కూడా పర్మినెంట్ చేయాలని చేపట్టిన సమ్మె 9 వ రోజు కొనసాగింది. కాగా సమ్మెకు ఐక్య వాల్మీకి బోయ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఉమ్మల్ల రాములు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇన్నాళ్ల చాలీచాలని జీతాలతో పని చేసామని ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా వీరి శ్రమను గుర్తించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు రమేష్, మౌలాలి, ఖలీల్, జగదీష్, జనార్దన్ రెడ్డి, ఇమ్రాన్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.



అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలుపుతున్న కార్మికులు

నియోజకవర్గంలోని రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
జడ్చర్ల : 9849038660 | నవాబ్‌పేట : 9502441223
మిడ్జిల్ : 9441365269 | బాలానగర్ : 9948900509
ఆంధ్రజ్యోతి దినపత్రిక కోసం : 9494828556

సినిమా గైడ్

వెంకటరమణ:	దర్శకుడు
దేవి :	గౌతమ్‌నంద
రాఘవేంద్ర :	నక్షత్రం
శ్రీనివాస :	ఫిదా

• ఇంటర్వ్యూ

ఫసల్ బీమా యోజన పథకానికి

దరఖాస్తు చేసుకోవాలి

• జడ్చర్ల ఏడీఏ నిర్మల



జడ్చర్ల : ఫసల్‌బీమా యోజన పథకానికిగాను జడ్చర్ల డివిజన్‌లో 77 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారని జడ్చర్ల ఏడీఏ నిర్మల తెలిపారు. ఈ పథకంపై పంటరుణాలు తీసుకోని రైతులు అంతగా ఆసక్తి చూపడం లేదని 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పేర్కొన్నారు.

ఫసల్‌బీమా యోజన పథకంలో ఎంత మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు.?

జడ్చర్ల డివిజన్ పరిధిలోని జడ్చర్ల, బాలానగర్, నవాబ్‌పేట, రాజాపూర్, మిడ్జిల్ మండలాలకు కలిపి డివిజన్ మొత్తంలో 77 మంది దరఖాస్తు చేసుకున్నారు.

పథకంలో లబ్ధి పొందేందుకు ఎవరు అర్హులు.?

ఈ పథకంలో ప్రీమియం చెల్లిస్తే, పంట నష్టపరిహారం వస్తుంది. బ్యాంకులలో పంట రుణాలు తీసుకోని వారు అర్హులు.

ఏఏ మండలాల్లో ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు.?

జడ్చర్ల మండలంలో 20మంది రైతులు, బాలానగర్‌లో ఇద్దరు, రాజాపూర్‌లో 20, నవాబ్‌పేటలో 35మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. మిడ్జిల్ మండలంలో ఎవరూ దరఖాస్తు చేసుకోలేదు.

ఏఏ పంటలకు ఫసల్‌బీమా యోజన పథకం వర్తిస్తుంది.?

మొక్కజొన్న, వరి, జొన్న, కందులు, పెసళ్లు, పత్తి పంటలకు ఈ పథకం వర్తిస్తుంది. ప్రతి రైతు ఆయా పంటలకు సంబంధించిన ప్రీమియంను డీడీల రూపంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

రాష్ట్రంలో నియంతల పాలన

- టీఆర్ఎస్ దౌర్జన్యాలపై టీపీసీసీ తరుపున రాష్ట్ర వ్యాప్త పోరాటాలు
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవి
- ప్రభుత్వ పాలనపై నిప్పులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మల్లురవి

బాలానగర్: అధికార మదంతో కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ పోలీసుల అండతో రాష్ట్రంలో నియంతల పాలన సాగిస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన టీఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులపై ఏమాత్రం కృతజ్ఞత భావం లేకుండా కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు పోలీసులతో దాడులు చేయించడం, అక్రమంగా కేసులు నమోదు చేయించడం దారుణమని అన్నారు. కరీంనగర్ జిల్లాలో 2014 ఎన్నికల సందర్భంగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తానని ప్రజల సమక్షంలో కేసీఆర్ హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షకు పూనుకున్న కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం.. ఆయన తన స్వంత నివాసంలో రిలే నిరాహార దీక్ష చేపడితే అసూయ, ద్వేషంతో మదమెక్కిన అహంకారంతో కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం రాత్రికిరాత్రే అతడిని నిర్బంధంలోకి తీసుకోవడం దారుణమని అన్నారు. సిరిసిల్లలో ఇసుక లారీని అడ్డుకున్నారన్న ఆరోపణలపై నిరుపేద దళితులు, బలహీనవర్గాలపై ఎస్సీ, డీఎస్పీ, సీఐలచేత థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురిచేయడం, బాధితులను పరామర్శించడానికి వెళ్లిన సీనియర్ కాంగ్రెస్ నాయకులపై పోలీసుల చేత దౌర్జన్యాలు చేయించడం కేసీఆర్ నియంతల పాలనకు, పోలీసు రాజ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో సింగరేణి, రామగుండం లాంటి బొగ్గు గనుల ప్రాంతంలో పేద ప్రజలు పనిచేస్తారని అలాంటి వారికి మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాలంటే విధిగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ దౌర్జన్యాలపై టీపీసీసీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తామని డాక్టర్ మల్లురవి ప్రకటించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మల వెంకటేశ్వర్‌రెడ్డి, గోపీనాయక్, బిచ్చునాయక్, బోడజానంపేట యాదయ్య, పెద్దయ్యపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'కౌన్సెలింగ్‌కు హాజరుకండి'

బాలానగర్: గిరిజన గురుకులాల్లో డిగ్రీ ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు బుధవారం మండల కేంద్ర సమీపంలోని గిరిజన గురుకుల కళాశాలలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని విద్యార్థులు అర్హులని ఆయన పేర్కొన్నారు.

కేజీబీవీలో దరఖాస్తుల ఆహ్వానం

రాజాపూర్: జిల్లా నలుమూలల్లో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో 6,7వ తరగతుల్లో ప్రవేశం కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో శ్రీనాథ్‌శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు మండల విద్యాధికారిని సంప్రదించాలని ఆయన సూచించారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

జడ్చర్ల: ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మండలంలోని ఆలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీసీ సేన ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుర్గుపల్లికృష్ణయాదవ్, లక్ష్మీనర్సిములు, రాజు, వినయ్, మన్యంకొండ, ప్రవీణ్, పాఠశాల హెచ్ఎం షాహీన్‌బేగం, కొంగళిబాల్‌రాజ్ తదితరులున్నారు.

ఘనంగా ఈదమ్మబోనాలు

మిడ్జిల్ : మండలంలోని వెలుగొమ్ముల గ్రామంలో మంగళవారం ఈదమ్మబోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఆలయానికి వెళ్లి నైవేద్యాలు సమర్పించి, మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేఖాబాయివిజయాజీ, ఉప సర్పంచ్ జంగమ్మమైసయ్య, వార్డు సభ్యులు సాయిలు, వెంకటయ్య, శేషయ్య, వెంకటమ్మలతో పాటు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో : మండల కేంద్రంతో పాటు, కుచ్చర్‌కల్, చెన్నవెల్లి గ్రామాల్లో మంగళవారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఆలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకొని నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం. చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ ఎంపీపీ నర్సింహులు, మాజీ సర్పంచులు మహిపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీజేపీ, టీడీపీ నాయకులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

తహసీల్దార్‌కు ఉద్యోగ సంఘాల వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

నవాబ్‌పేట: ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని, కొత్త పెన్షన్ విధానం నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని ఉద్యోగ సంఘాల నాయకులు విజయ్‌కుమార్, భగవంతురాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడారు.

భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కృష్ణారెడ్డి



జడ్చర్ల: భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జడ్చర్లకు చెందిన కరకల కృష్ణారెడ్డిని నియమిస్తూ నియామకపత్రాన్ని సంఘ్ అధ్యక్షుడు అంజిరెడ్డి అందించారు. హైదరాబాద్‌లోని తిలక్‌నగర్‌లోని భారతీయ కిసాన్‌సంఘ్ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో నియామకపత్రాన్ని అందించినట్లు కృష్ణారెడ్డి విలేకరులకు తెలిపారు.

'ముర్రుపాలతో రోగ నిరోధక శక్తి'

జడ్చర్ల: పుట్టిన పిల్లలకు ముర్రుపాలు ఎంతో శ్రేయస్కరమని, రోగ నిరోధకశక్తి పెరుగుతుందని ఆరోగ్య కార్యకర్త మంజుల పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీరాంనగర్, శివాజీనగర్, శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని తల్లులకు, గర్భిణులకు, బాలింతలకు కొత్తబజారు ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల విశిష్ఠతను ఆమె వివరించారు. ఈనెల 10న నిర్వహించే నట్టలనివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ పిల్లలకు నట్టల నివారణ మాత్రలు వేయించాలని కోరారు. తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్తలు సంపద, భారతి, అలివేలు, ఆశ కార్యకర్తలు సాజిదా, రేణుకతో పాటు, స్థానికులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలంటూ వినతి



జడ్చర్లలో నయాబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జడ్చర్ల: ఎస్సీ వర్గీకరణను కోరుతూ మంగళవారం ఎమ్మార్పీఎస్ సభ్యులు జడ్చర్ల నయాబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఎస్సీ వర్గీకరణకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింపచేయాలంటూ డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో సమితి మండల అధ్యక్షులు వినోద్, భీంరాజ్, యాదయ్య, రామస్వామి, జలంధర్, రాములు, పెంటయ్య, నర్సిములు, చెన్నయ్య, శ్రీనివాస్, మహేష్, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

మిడ్జిల్: ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ పాండునాయక్‌కు అందించారు. ధర్నాకు మాజీ జడ్పీటీసీ రబ్బానీ, ఖాజా తదితరులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సమితి తాలుకా ఇన్‌చార్జి మంద భీంరాజ్, మండల అధ్యక్షుడు గణేష్ మాదిగ, నాయకులు కవిత, లక్ష్మీ, పద్మ, భరత్‌కుమార్, కృష్ణ, విష్ణు, వెంకటేష్, శ్రీకాంత్, రామచందర్, హరికృష్ణ, ఆంజనేయులు, రమేష్, రాజు, లక్ష్మయ్య తదితరులున్నారు.

ట్రాక్టర్ బోల్తా.. యువకుడికి స్వల్ప గాయాలు

నవాబ్‌పేట: మండలంలోని పోమాల గ్రామంలోని ఓ వ్యవసాయ పొలంలో నారుమడి దున్నుతుండగా గ్రామానికి చెందిన సురేందర్‌గౌడ్ ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో డ్రైవర్ మహేష్ ఎగిరి కిందపడ్డాడు. గమనించిన ఇరుగుపొరుగు రైతులు వెంటనే మహేష్‌ను పక్కకు తీసుకొచ్చారు. ట్రాక్టర్‌ను బయటికి తీసేందుకు ప్రయత్నించగా ఫలితం లేకపోయింది. ట్రాక్టర్ పూర్తిగా బురదలోకి కూరుకుపోయింది. అయితే ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నవాబ్‌పేట: మండలంలోని యన్మనగండ్ల గ్రామంలో ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ జరీనారవూఫ్‌షరీఫ్‌లు విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం హన్మంతురావు, ఉప సర్పంచ్ రఘు, తదితరులున్నారు.

ఎరువుల నాణ్యతను పరిశీలించిన అధికారులు

మిడ్జిల్: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను మంగళవారం ఫర్టిలైజర్ స్పెషల్‌స్క్వాడ్ అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీలు చేసింది. మన గ్రోమోర్, సుధాట్రేడర్స్, భాస్కర్ ట్రేడర్, సింగిల్‌విండో కార్యాలయం, తిరుమల ఫర్టిలైజర్ దుకాణాల్లోని ఎరువులను అధికారులు పరిశీలించారు. తనిఖీల్లో ఏడీఏ వెంకటేశ్వర్‌రావు, ఏఓ కృష్ణకిషోర్, ఏఈవో నవతేజ ఉన్నారు.

రుబెల్లాపై కేజీబీవీలో అవగాహన

నవాబ్‌పేట: రుబెల్లా కార్యక్రమంపై మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. 15 సంవత్సరాలలోపు చిన్నారులందరు ఎమ్మార్ వాక్సిన్లు వేయించుకోవాలన్నారు.

ఆహార భద్రతపై అవగాహన

నవాబ్‌పేట: మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆహారభద్రత స్కీం పరిధిలో ఉన్న రైతులకు పంటలు పండించే విధానం, మెళకువలపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీపీ శ్రీనివాస్ రైతులకు ఉచితంగా వ్యవసాయ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ గోపీనాథ్, సర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు

ధన్వాడ : స్థానిక ఎమ్మార్సీలో మంగళవారం విద్యార్థులకు డాక్టర్ ఎంఏ ఖలీం ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సంగీత మాట్లాడుతూ ఫిజియోథెరపీ వల్ల కలిగే లాభాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో మాసన్న, నారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

'రైతుల కోరిక మేరకే విద్యుత్ సరఫరా'

ధన్వాడ : స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలో రైతుల కోరిక మేరకే పగలు 6గంటలు, రాత్రి 3గంటలు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈ చంద్రశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తాము రైతులకు 9గంటల నిరంతర విద్యుత్ ను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, కానీ ఉమ్మడి మండలంలోని రాకొండ, పూసల్‌పాడ్, ఎలిగండ్ల రైతులు రెండు విడతల కరెంటు ఇవ్వాలని కోరుతున్నారన్నారు. కంసాన్ పల్లి గ్రామ పంచాయతీ వారు 9గంటల నిరంతర విద్యుత్ ఇవ్వాలని పంచాయతీ తీర్మానం చేస్తే ఆ గ్రామానికి 9గంటలు పగటిపూట త్రీఫేజ్ కరెంటు ఇస్తామన్నారు. కంసాన్ పల్లికి కూడా పగలు 6గంటలు, రాత్రి 3గంటల కరెంటు ఇస్తున్నామని, సమస్యలను తమ దృష్టికి తేవాలే తప్పా ఆందోళనలు చేయడం సరికాదన్నారు.

ఆర్థిక సహాయం మంజూరు

ధన్వాడ : మండలంలోని కొండాపూర్‌లో గుడుంబా తయారీకి స్వస్తి చెప్పిన హరిజన్ చిన్న చెన్నప్పకు చెప్పుల డబ్బా కోసం రూ.2 లక్షలు మంజూరు చేసిందని ఎంపీడీఓ శశికళ, ఈఓపీఆర్డీ కాశప్పలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే హనుమాన్ పల్లి పంచాయతీ పరిధిలోని రత్నావత్ కమలమ్మ గుడుంబా వ్యాపారానికి స్వస్తి చెప్పగా, ఆమె ఉపాధి కోసం ప్రభుత్వం రూ.లక్ష మంజూరు చేస్తే ఆ నిధులతో 14గొర్రెలు, ఒక్క పొట్టేలు కొనుగోలు చేసి ఇచ్చామన్నారు.

ఎన్ ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఖురేషి

నారాయణపేట టౌన్ : ఎన్ ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడిగా సయ్యద్ మహ్మద్ ఖురేషిని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చెన్న కేశవరెడ్డిలు మంగళవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

'కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

దామరగిద్ద : మోదీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఉడ్మల్‌గిద్ద గ్రామంలో మంగళవారం బూత్ కమిటీ సమావేశాన్ని నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వాటిని అర్హులకు అందించేలా కార్యకర్తలు ముందుకుసాగాలన్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో రాజు, గోపాల్, వెంకటప్ప, నాగరాజు, ఆశప్ప ఉన్నారు.

ఘనంగా రక్షాబంధన్

నారాయణపేట రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రక్షాబంధన్ కొనసాగింది. సోమవారం చంద్రగ్రహణంతో ఉదయంలోపే రాఖీలు కట్టాలన్న నిబంధన ఉండడంతో పలువురు మరుసటి రోజు పండుగను జరుపుకున్నారు. ఈసందర్భంగా రాఖీలు కట్టి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సింగారం గ్రామంలో అంగన్‌వాడీ చిన్నారులు సర్పంచ్ కె.నాగిరెడ్డికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. శాసన్‌పల్లిలో ఓచెల్లి అన్నకు రాఖీ కట్టి హెల్మెట్‌ను బహూకరించింది.

దామరగిద్ద : మండలంలోని కాన్ కూర్తి గ్రామ సిద్దార్థ పాఠశాలలో విద్యార్థులు రక్షాబంధన్ ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో రమేష్, బస్వరాజ్, శ్రీకాంత్ , సునీత పాల్గొన్నారు.

ధన్వాడ : మండలంలోని గోటూర్‌లోని పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం అంగన్ వాడీ కార్యకర్తలు రక్షాబంధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈడ్గి బాలకిష్టమ్మ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌనినాగేశ్వర్‌రెడ్డికి రాఖీ కట్టారు. కార్యక్రమంలో బాల్‌రాజ్, సంజీవ్, ప్రసన్న, రమాదేవి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెవెన్యూ సర్వే

దామరగిద్ద / ధన్వాడ / కోయిలకొండ రూరల్ : దామరగిద్ద మండలం లింగారెడ్డిపల్లి, లక్ష్మీపూర్, పిడెంపల్లి, దేశాయిపల్లి, బాపన్ పల్లి, ధన్వాడ మండలం కంసాన్ పల్లి, కోయిలకొండ మండలం గార్లపాడ్, మల్కాపూర్, ఇంజమూర్, జమాల్‌పూర్, ఆచార్యపూర్ గ్రామాల్లో మంగళవారం అధికారులు ఇంటింటి రెవెన్యూ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల ఇళ్లను సందర్శించి దస్త్రాలను పరిశీలించి తప్పులను సరి చేసేలా రికార్డులో నమోదు చేసుకున్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్లు బాలాజీ, సువర్ణరాజు, డీటీలు ఖలీల్, రాజారమనారావు, ఆర్ఐలు ప్రశాంత్ కమార్‌రెడ్డి, కుమార్‌స్వామి, వీఆర్వో శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు శంకరమ్మ, శ్రీహరిగౌడ్, గంగిరెడ్డి, నాయకులు శివరాజ్, పరంధాములు, రాంచంద్రయ్య, అంజప్ప, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు పీఆర్టీయూ సమావేశం

దామరగిద్ద : టీఎస్ పీఆర్టీయూ మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం నాయకులు సత్యనారాయణరెడ్డి, రాజ్‌కుమార్‌లు మంగళవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

తాగునీటికి తప్పని తంటాలు


22వ వార్డులో కుళాయి వద్ద వరుస కట్టిన బిందెలు

నారాయణపేట టౌన్ : వర్షాకాలం ప్రారంభమైనా పట్టణ వాసులకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. కుళాయిల వద్ద బిందెలు వరుసలో పెట్టి నిరీక్షించాల్సిన పరిస్థితులే ఉన్నాయి. పట్టణంలోని 22, 4వ వార్డుల్లో తాగునీటి కోసం ప్రజలు కుళాయిల వద్దకు బిందెలతో పరుగులు తీస్తున్నారు. తీరా అక్కడికెళ్తే అప్పటికే పదుల సంఖ్యలో బిందెలు వరుసలో దర్శనమిస్తున్నాయి. దీంతో గంటలకొద్ది నిరీక్షించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. మూడ్రోజులకోసారి మున్సిపల్ ద్వారా నీటి సరఫరా చేస్తుండడంతో కష్టాలు మళ్లీ మొదటికి వచ్చాయి. ఇకనైనా అధికారులు స్పందించి తాగునీటి కోసం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు.

'డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి'



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న పొద్దుటూరి ఎల్లారెడ్డి

నారాయణపేట టౌన్ : డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని డా.పొద్దుటూరి ఎల్లారెడ్డి అన్నారు. స్థానిక ఎస్ఎల్‌డీసీలో మంగళవారం ఎన్ సీసీ, ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డా.రజితసింహారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యవక్తగా ఎల్లారెడ్డి హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పర్యవేక్షణ లేకుంటే చిన్నారులు పెడదోవ పట్టే అవకాశముందన్నారు. మత్తు వల్ల కల్గే నష్టాలను అధ్యాపకులు విద్యార్థులకు వివరించాల్సిన అవసరముందన్నారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. యువత మేల్కొని భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, రిటైర్డ్ హెడ్ ఎం బాలస్వామి డ్రగ్స్ వాడడం ద్వారా కల్గే అనర్థల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ అధికారి జయపాల్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారులు శ్రీనివాసులు, హీర్యానాయక్, కమలమ్మ, సునీత, అధ్యాపకులు విజయలక్ష్మి, డా.ఉమాదేవి, శ్రీనివాస్, గోపాలకృష్ణ, సత్యభాస్కరరెడ్డి కృపాకర్‌రెడ్డి, సుదర్శన్ గౌడ్, ఎన్ సీసీ కెడెట్లు, ఎన్ ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ ప్రారంభానికి తొలగిన చిక్కులు


రైతుబజార్ కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న నాయకులు

నారాయణపేట టౌన్ : స్థానికంగా రూ.16లక్షల వ్యయంతో రైతు బజార్‌ను, రూ.35.56 లక్షలతో 16 దుకాణాలను నిర్మించారు. గత ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభమైనా పలు కారణాలతో నత్తనడకన సాగాయి. సంబంధిత కాంట్రాక్టర్ ఒప్పంద సమయం ముగిసినా పనులు పూర్తి చేయకపోవడంతో ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి, జేసీ శివకుమార్ నాయుడు, సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య, మార్కెటింగ్ శాఖకు చెందిన డీఈ అధికారిని నియమించి పనులను పూర్తి చేసేందుకు కృషి చేశారు. ఆరు నెలల క్రితమే రైతు బజార్ పనులు పూర్తైనా ఔట్ గేట్ విషయంలో మున్సిపల్ అధికారులు అభ్యంతరం తెలపడంతో పనులు అక్కడే నిలిచిపోయాయి. ఈ విషయాన్ని మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ చొరవ తీసుకొని చైర్‌పర్సన్ గందె అనసూయ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం మంగళవారం పుర చైర్మన్, కమిషనర్ సురేష్, ఇంజనీర్ ఖాజా, మార్కెట్ చైర్మన్ రైతు బజార్‌కు వెళ్లి పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్‌ను అక్కడికి పిలిపించి పనులు పూర్తి చేయాలని సూచించారు. వారి వెంట కన్న జగదీష్ , మహమూద్, గందె చంద్రకాంత్ , శ్రీపాద్, మహేష్, శివ తదితరులున్నారు.

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	గౌతమ్‌నంద
మహేశ్వరి	నక్షత్రం
బాబా 70 ఎంఎం	గ్రీన్ కార్డ్
బాబా 35 ఎంఎం	ఇదే దెయ్యం

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	50	బెండకాయ	40
క్యాప్సికమ్	50	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	60	చిక్కుడు	40
పాలకూర	30	బీన్స్	60
క్యాబేజీ	40	క్యారెట్	80
వంకాయ	50	చౌళకాయ	30

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.29,600
కిలో వెండి	రూ.39,500

ఘనంగా రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

నారాయణపేట టౌన్ : స్థానిక పరిమళాపురంలో మంగళవారం రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామి వారికి సుప్రభాత సేవ, నిర్మాల్యం, అష్టోత్తర సేవ, పంచామృత అభిషేకం, మహా అలంకరణ, నైవేద్యం, మహా మంగళహారతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నర్సింహాచారి, డా.నారాయణరావు, రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు భీంసేన్ రావు, శాంతానంద్ పురోహిత్ , శ్రీధర్‌రావు, సీతారామారావు, శ్రీనివాస్‌రావు, శేషు, ప్రకాష్, వెంకటేష్, భీంసేన్ రావు జోషి, హన్మేష్, విజయచారి, వెంకుశాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మతల్లి శోభాయాత్ర

ధన్వాడ : పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కిష్టాపూర్‌లో విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం పురేంద్రచారి సారథ్యంలో గణపతి, మంటప పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు శెట్టి, నర్సింహయ్య శెట్టి, లావణ్య, వెంకటయ్య పాల్గొన్నారు.


పోచమ్మతల్లి విగ్రహంతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhrajyothy

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా..
మాకు ఫోన్ చేయండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690

పకడ్బందీగా ఐటీఐ పరీక్షలు

భూత్పూర్: మండల కేంద్రంలోని పాలమూరు ఐటీఐలో మంగళవారం నిర్వహించిన రెండో సంవత్సరం ఐటీఐ విద్యార్థులకు నాల్గవ సెమిస్టర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించినట్లు డి పార్ట్‌మెంటల్ అధికారి గౌరీపతి తెలిపారు. మొత్తం 42 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 38 మంది హాజరయ్యారని, మిగతా నలుగురు గైర్హాజర్ అయ్యారని అన్నారు.

మినీ ఇంటర్వ్యూ

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

సర్పంచ్ వెంకటేష్



దేవరకద్ర: మండల పరిధిలోని కోయిల్‌సాగర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని దేవరకద్ర గ్రామ సర్పంచ్ వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలు తెలిపారు.

గ్రామాభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

గ్రామంలోని ఉన్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం.

పారిశుధ్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

గ్రామంలోని డ్రైనేజీ, మురుగుకాల్వల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నాం.

ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా.?

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవడమే కాకుండా పథకాల సద్వినియోగంపై గ్రామాలకు అవగాహన కల్పిస్తున్నాం.

గ్రామ అభివృద్ధిపై ఎలాంటి చర్యలు తీసు కుంటున్నారు.?

గ్రామ సంక్షేమం కోసం హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాను.

'మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట'

చిన్నచింతకుంట: కేంద్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని బీజేపీ బీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు నంబిరాజు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో మం డల మైనార్టీ మోర్చ అధ్యక్షుడి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాములు, మైనార్టీ నాయకులు జలీల్, ఖలీల్, హమీద్, సలీం, హన్సన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎంను బలోపేతం చేస్తాం

చిన్నచింతకుంట మండలంలో బీజేవైఎంను మరింత బలోపేతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని బీజేపీ జిల్లా నాయకులు కుర్వ రమేష్ తెలిపారు. మంగళవారం చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తి గ్రామంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు నరేందర్‌జీ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు శంకర్ యా దవ్, బాలస్వామి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని ధర్నా

దేవరకద్ర: గ్రామంలో నెలకొన్న లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని మంగళవారం రైతులు సబ్‌స్టేషన్ ముందు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లో ఓల్టేజ్ సమస్య వల్ల పంట పొలాలకు నీరు సక్రమంగా అందడంలేదని అన్నారు. ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టిం చుకోవడం లేదన్నారు. అనంతరం సంఘటన స్థలానికి విద్యుత్ శాఖ ఏఈ వచ్చి గ్రామంలో నెలకొన్నటువంటి లోఓల్టేజీ సమస్యను వారం లోపు పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించుకున్నారు.

తెరుచుకున్న కురుమూర్తి ఆలయం

చిన్నచింతకుంట: చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో చంద్రగ్రహణం కారణంగా సోమ వారం మూసివేసిన కురుమూర్తి వెంకటేశ్వరస్వామి ఆల యాన్ని మం గళ వారం తెల్లవారు జామున 5.30 గంటలకు వేద పండితులు, అర్చకులు, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి ప్రధాన గర్భగుడి తలుపులను తెరిచారు. అనంతరం క్షేత్రానికి ఎలాంటి దోషం కలగకుండా ఉండేందుకు అర్చకులు స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వధువుకు పట్టుచీర, నగదు సాయం

చిన్నచింతకుంట: టీ టీడీపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి తరపున మంగళవారం మండలంలోని ఉంద్యాల గ్రామానికి చెందిన వనజ, వెంకటేష్‌ల కూతురు జయశ్రీ వివాహం ఈ నెల 9 న జరిగింది. వధువుకు పట్టుచీర, ఆర్థిక సాయం అందజేసినట్లు టీడీపీ మండల అధ్యక్షుడు వజీర్‌బాబు, సింగిల్‌విండో చైర్మన్ జైపాల్‌రెడ్డి, ఉంద్యాల గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, చెన్నారాయుడు, గోవిందగౌడ్, వేణుగోపాల్‌శెట్టిలు తెలిపారు.

డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కోసం సర్వే

అడ్డాకుల: మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మంగళ వారం రెవెన్యూ అధికారులు డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలో ఇళ్లు లేని వారి వివరాలు సేకరించారు. ఈ సర్వేలో వీఆర్‌ఓ కిరణ్, ఎంపీటీసీ శ్రీనివాసులు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

'రికార్డుల పరిశీలనకు సహకరించండి'

మూసాపేట: భూరికార్డుల పరిశీలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని మూసాపేట తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి కోరారు. మంగళ వారం ఆయన జానంపేట గ్రామంలో పర్యటించి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. భూ యజమానులు అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

మాక్ అసెంబ్లీ ద్వారా ఆకట్టుకున్న విద్యార్థులు

అడ్డాకుల: కందూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. విద్యార్థులకు అసెంబ్లీ నిర్వహణ పట్ల అవగాహన కల్పించారు. వివిధ పాత్రల్లో విద్యార్థులు ప్రజా ప్రతినిధుల్లా మాట్లాడి ఆకట్టుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిప్రసాద్, రాజవర్ధన్ రెడ్డి, ఎ. బాలరాజు, హైమావతి, విశ్వరూప, సుగుణ, శాంతిశ్రీ, డి. శ్రీనివాస్ రవికుమార్, గుప్త, ఉపేంద్ర, రామచేందర్, జహంగీర్‌ఖాన్ , బాబర్, ఊశన్న, తదితరులు పాల్గొన్నారు.

కలగానే కేజ్‌కల్చర్

- 30వేల చేప పిల్లలు వదిలేందుకు సన్నద్ధం
- రూ. 30 లక్షల నిధులు మంజూరు



చేప పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న మత్స్యకారులు

దేవరకద్ర: రాష్ట్రంలో మొదటిసారిగా చేపల పెంపకంలో కొత్త ప్రయోగానికి కేజ్‌కల్చర్ వ్యవస్థకు కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపలు పెంచినా ఆశించిన స్థాయిలో పెరగకపోవడంతో కేజ్‌కల్చర్ లక్ష్యం నీరుగారుపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో రెండేళ్ల కిందట 60వేల పంగస్, తెలేపియా జాతికి చెందిన చేప పిల్లల రకాలను బాక్సుల్లో వేసి 8 నెలల వ్యవధిలో పెంచారు. బ్యాక్సుల్లో చేపల మధ్య ప్రాణవాయువు (ఆక్సిజన్) అందక పోవటం, చేప పిల్లల సంఖ్య అధికమవడం వంటి కారణాలతో కొన్ని చేపలు చనిపోగా మరికొన్ని చేపల్లో ఎదుగుదల రాలేదు. కాగా ఈ ఏడాది మరోసారి కేజ్‌కల్చర్ పద్ధతిలో 30వేల చేప పిల్లలను మత్స్యశాఖ ఆధ్వర్యంలో కేజ్‌కల్చర్ విధానంలో పెంచేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేశారు.

పకడ్బందీగా అమలుకు సిద్ధం

కేజ్‌కల్చర్ గతేడాది ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో మత్స్యశాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. ఈ ఏడాది మత్స్యకారులు లబ్ధి పొందేలా ఈ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. చేపలను పెంచేందుకు గానూ మత్స్యశాఖ రూ. 30 లక్షలు నిధులను మంజూరు చేసింది. ఇందులో 10 శాతం కంట్రిబ్యూషన్ గా మత్స్యకారులు భరించాల్సి ఉంది. సెప్టెంబర్‌లోగా 10 బాక్సుల్లో 30వేల చేపపిల్లలను పెంచేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో 750మంది మత్స్యకారులు లబ్ధి పొందనున్నారు.

కేజ్‌కల్చర్ వరంలాంటిది



కేజ్‌కల్చర్ మత్స్యకారులకు వరం. గతేడాది చేపల పెంపకంపై మత్స్యకారులకు అవగాహన లేక దిగుబడి రాలేదు. ఈ ఏడాది అధికారులు ఇలాంటివి జరగకుండా చూడాలి.

ఆంజనేయులు

మత్స్యకారులకు పెద్దపీట



తెలంగాణలో ఉన్న మత్స్యకారు లకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. కేజ్‌కల్చర్‌లో మత్స్యకారులు తక్కువ సమయంలో పెంచి అమ్మడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా ఎ దుగుతాయి.

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

ఎస్సీ వర్గీకరణ చేయాలి

భూత్పూర్: ఎస్సీ వర్గీకరణ చేయాలని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు జే.బాలరాజు కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆగస్టు 7న 20 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అనంతరం డిప్యూటీ తహసీల్దార్ అబ్రహంలింకన్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కాన్సీరాం, గంగయ్య, ఊశన్న, బల్‌రాం, కొండయ్య, నర్సింహులు, కృష్ణయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మూసాపేటలో

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణయ్య మాదిగ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకుడు సురేందర్‌మాదిగ, మండల నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

అడ్డాకుల: మండల పరిధిలోని పొన్నకల్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి నాగయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు తీరును పరిశీలించారు. విద్యార్థులు కనీస అభ్యాసన సాధన(3ఆర్,ఎస్) అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శిక్షణలో తెలిపిన విధంగా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయురాలు వాణిని ఆదేశించారు.

భూముల సర్వేలను పకడ్బందీగా నిర్వహించాలి

తాటికొండ, (భూత్పూర్): భూముల సర్వేలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రోనాల్డ్‌రోస్ అన్నారు. మంగళవారం మండలంలోని తాటికొండ గ్రామంలో రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి భూముల సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు, రెవెన్యూ అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. రికార్డు పరంగా భూములను గుర్తించి రైతుల వివరాలు ఆన్ లైన్ లో అమలయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఆర్‌ఐలు హాజిర, మధుసుదన్ గౌడ్, సర్పంచు శ్రీధర్‌రెడ్డి, వీఆర్‌ఓలు హన్మంతు, వెంకట్‌రెడ్డి, అజీమ్, లోకేశ్వరి, సబిత, బీమపల్లి, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, ఉన్నారు.

విద్యార్థులకు రాఖీలు కట్టిన యువకులు

మద్దిగట్ల, (భూత్పూర్): మండలంలోని మద్దిగట్ల గ్రామంలో యూపీఎస్ పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామంలో ఉన్న ముదిరాజ్ యువజన సంఘం యువకులు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా రక్షాబంధన్ యొక్క విశిష్ఠత గురించి యువకులు వివరించారు. నేటి సమాజంలో అందరికి సమాన హక్కులతో పాటు సమాజసేవలో యువత భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, యువజన సంఘం యువకులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

అమిస్తాపూర్, (భూత్పూర్): విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మంగళవారం మండలంలోని అమిస్తాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం అమిస్తాపూర్ గ్రామానికి చెందిన బత్తుల రాజు (45) ఇంటిపై ఉన్న బోరు పైపులు తీసుకెళ్తుండగా ఇంటి పక్కనే ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు పైపులకు తగలడంతో బత్తుల రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో గాయపడ్డ బత్తుల వెంకటయ్యను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

గ్రామాల్లో రెవెన్యూ అధికారుల సర్వే

దేవరకద్ర: మండలంలోని వివిధ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ చిన్నకిష్టన్న తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరి ధిలోని గోప్లాపూర్, పెద్ద రాజమూర్ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించి రైతుల యొక్క భూ సమ స్యలు, పాసు పుస్తకాలలో తప్పొప్పుల సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ సిరాజుద్దీన్ , ఆర్ఐ. వెంకటేశ్వర్‌రెడ్డి, జాఫర్, వీఆర్‌వో వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : నక్షత్రం

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	80	కాకరకాయ	40
టమాట	60	చౌవులకాయ	30
వంకాయ	60	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

'డీఎస్సీని నిర్వహించాలి'

ఊట్కూర్: టెట్ ఫలితాలు విడుదలైనందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీఎస్సీ నిర్వహించాలని మండల నిరుద్యోగ ఉపాధ్యాయులు హెచ్.నర్సింహ, బాలప్ప, సురేందర్‌గౌడ్, చంద్రకాంత్, వెంకటేష్ తదితరులు డిమాండ్ చేశారు. టెట్ వెంటనే డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి చేసిన ప్రకటనను నిలబెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా డీఎస్సీ నిర్వహించకుంటే నిరుద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దంగల్
మద్దూర్
సత్యనారాయణ : ఫిదా
కోస్గి
శ్రీలక్ష్మి : ఫిదా

రోడ్డు ప్రమాద బాధితుల్ని పరామర్శించిన దయాకర్‌రెడ్డి

● బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత


పులిమామిడిలో చంద్రమ్మ భర్తకు నగదును అందిస్తున్న దయాకర్‌రెడ్డి

ఊట్కూర్: రెండు రోజుల క్రితం మక్తల్ మండలం కాచ్వార్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పులిమామిడి గ్రామవాసి చంద్రమ్మ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రమ్మ భర్త కాళప్పకు రూ.2వేల నగదుతో పాటు, 50కిలోల బియ్యాన్ని ఆయన అందించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉంటూ కుటుంబ బాగోగులు చూసుకోవాలని కాళప్పకు సూచించారు. దయాకర్‌రెడ్డి వెంట టీడీపీ నాయకులు బసిరెడ్డి, రత్నయ్య, రఘుపతిరెడ్డి, సమరసింహారెడ్డి, శరణప్ప తదితరులున్నారు.

మక్తల్: మండలంలోని మాదనX పల్లి, జక్లేర్, బొందల్‌కుంట గ్రామాలకు చెందిన రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం కాచ్వార్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మాదనX పల్లికి చెందిన కుర్మయ్య, హన్మంతు, జక్లేర్‌కు చెందిన జయమ్మ, బొందల్‌కుంట చంద్రమ్మ మొత్తం ఏడు మంది మృతి చెందారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే మాదనX పల్లి గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.2వేల నగదు, 50కిలోల బియ్యమందించారు. ప్రమాదం జరిగి ఏడుగురు మృతిచెందినా ఇంతవరకు అధికార యంత్రాంగం పట్టించు కోకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తాయప్ప, నాయకులు ప్రతాప్‌రెడ్డి, భీమేష్ తదితరులు ఉన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి



కోస్గి మండలం గుండుమాల్‌లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రతంగ్‌పాండురెడ్డి

● తెలంగాణలో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు..
● బూతX స్థాయిలో కార్యకర్తలు చురుగ్గా ఉండాలి
● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్ పాండురెడ్డి

కోస్గి: తెలంగాణలో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్‌పాండురెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గుండుమాల్ గ్రామంలో నిర్వహించిన పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు గ్రామ బూత్ స్థాయిలో చురుగ్గా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మోదీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, తెలంగాణాలో పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు బంటురమేశ్, మదన్, గందె వెంకటయ్య, శ్రీకాంత్, కిరణ్, కన్నరావు, నారాయణ, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి'


మాట్లాడుతున్న కొండయ్య

మాగనూర్: 2019లో జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కొండయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని నేరేడ్‌గోం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు జయానంద్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో కొండయ్య మాట్లాడారు. రాష్ట్రంలో కుటుంబ పాలనను సాగనంపేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. సమావేశంలో పార్టీ జాతీయ నాయకుడు అమర్‌కుమార్‌దీక్షితX , రాష్ట్ర నాయకుడు విద్యాసాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌సాగర్, కనకరాజు, కృష్ణయ్య, మురళీధర్‌గౌడ్, గొల్లనారాయణ, అశోక్‌గౌడ్, మారెప్ప, కాళప్ప, బూతX కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఇంటర్వ్యూ

విద్యార్థులున్న చోట పాఠశాలలను తిరిగి ప్రారంభిస్తాం

● ఎంఈవో వెంకటయ్య



ఊట్కూర్ : విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యార్థులున్న చోట తిరిగి పాఠశాలలను ప్రారంభిస్తామని ఎంఈవో వెంకటయ్య అన్నారు. మంగళవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

మూసిన పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని ఆదేశాలు ఉన్నా ఎందుకు ప్రారంభం కాలేదు.?

ఆదేశాల పరిశీలన అనంతరం విద్యార్థుల సంఖ్యను బట్టి తిరిగి పాఠశాలలను ప్రారంభిస్తాం.

ఎన్ని పాఠశాలలు గతంలో ఇతర పాఠశాలల్లో విలీనం చేశారు.?

పదిలోపు విద్యార్థులు ఉన్నందున సామనూర్, జిర్నల్లి, అమీన్‌పూర్ ఉర్దూ మీడియం పాఠశాలల్ని విలీనం చేశాం.

ఎంతమంది విద్యావలంటీర్లను నియమించారు.?

మండలానికి 63 విద్యావలంటీర్ల పోస్టులు వచ్చాయి. ఇందులో 62మంది నియామకం జరిగింది. ఉర్దూ మీడియంలో ఫిజికల్ సైన్స్‌కు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. అందుకే ఒక పోస్టు మిగిలింది.

విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా.?

ఇప్పటికే అన్ని పాఠశాలలకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు ఇవ్వడం జరిగింది. కొరత ఉంటే మళ్లీ ఇస్తాం.

ప్రస్తుతం ఏ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రారంభించారు.?

ఈ విద్యా సంవత్సరం ఊట్కూర్‌లోని సీపీఎస్, జీపీఎస్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించాం. గత సంవత్సరం ఓబ్లపురం, పెద్దజట్రం, బిజ్వార్‌లోని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రారంభించాం.

పాఠశాలల్లో నీటి కొరత ఎలా ఉంది.?

నీటి కొరత ఉన్నది వాస్తవం. త్వరలో మిషన్ భగీరథ పూర్తి అయితే ప్రతి పాఠశాలకు ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా నీళ్ల వస్తాయి.

'మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి'


ముష్టిపల్లిలో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఏపీఓ మాధవ్‌రెడ్డి

మక్తల్: మండలంలో మాడల్ గ్రామాలుగా ఎంపిక చేసిన ముష్టిపల్లి, ఖానాపూర్, కాట్రేవ్‌పల్లి, చందాపూర్ గ్రామాల్లో వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించడానికి కృషి చేస్తామని ఏపీఓ చిట్టెం మాధవ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ముష్టిపల్లిలో వ్యక్తిగత మరుగుదొడ్లను ఆయన పరిశీలించి, మాట్లాడారు. గ్రామంలో 115 వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 87 పూర్తి అయ్యాయని మిగతా 28 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కూలీల కొరతతో పనులు సకాలంలో పూర్తి కావడం లేదన్నారు. వారంరోజుల్లో వందశాతం మరుగుదొడ్లను పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు.

కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ఊట్కూర్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభు త్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఏబీవీపీ నాయకులు ధర్నా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ర్యాలీగా వచ్చి సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తు కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా పరిషతX అధ్యక్షుడు భరత్ మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ తిరుపతయ్యకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ధర్నాలో పరిషతX నాయకులు భరత్, ఉత్తేజ్, సందీప్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు నర్వకు మంత్రి లక్ష్మారెడ్డి రాక

నర్వ: మండల కేంద్రంలో పంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవం, అంబులెనX్స ప్రారంభ కార్యక్రమాలకు బుధవారం నర్వకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా.లక్ష్మారెడ్డి రానున్నారని గ్రామ సర్పంచX స్వాతిలక్ష్మీకాంతX రెడ్డి తెలిపారు. టీఆర్ఎస్ శ్రేణులు కార్యక్రమాలకు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు.

రేపు నేత్ర చికిత్స శిబిరం

కోస్గి: జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్‌క్లబ్ కోస్గి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నేత్ర వైద్యుడు భాస్కర్‌గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్‌కార్డును తీసుకురావాలని సూచించారు.

'భోజన ఏజెన్సీలను రద్దు చేయొద్దు'

కోస్గి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలను తొలగించడం సరైంది కాదని సీఐటీయూ డివిజన్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన భోజన ఏజెన్సీ నిర్వాహకులతో కలిసి తహసీల్దార్ బాలచందర్‌రావు, ఎంపీడీఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేసి స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చి ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు కొమ్ము కాస్తోందని విమర్శించారు.

కొత్తపల్లిలో ఏకరూప దుస్తుల పంపిణీ

మాగనూర్: మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 265 మంది విద్యార్థులకు మంగళవారం సర్పంచX అంజప్పగౌడ్, హెచX ఎం వెంకటయ్యలు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభం

ఊట్కూర్: మండల కేంద్రంలోని కుర్వగేరిలో మంగళవారం సీసీ డ్రైనేజీ పనులను సర్పంచ్ భాస్కర్ ప్రారంభించారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామంలో రూ.74 లక్షలతో చేపట్టిన నిర్మాణ పనులను సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ గోవిందప్ప, నాయకలు కృష్ణయ్యగౌడ్‌లు పూజచేసి, పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్, వార్డు సభ్యురాలు మాలమ్మ, నాయకులు ఆశప్ప, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

రుబెల్లా వ్యాక్సినX పై అవగాహన

నర్వ: నర్వ జడ్పీహెచX ఎస్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు, తల్లిదండ్రులకు జీహెచX ఎం విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రుబెల్లా వ్యాక్సినX పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి సిద్ధప్ప వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలను వివరించారు. అలాగే, ఆరోగ్యంపై పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయుడు రాజేష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చిన్నపొర్లలో(ఊట్కూర్): మండలంలోని చిన్నపొర్ల గ్రామ ఉర్దూ మీడియం పాఠశాలలో మంగళవారం మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినX పై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఏఎనX ఎం దేవికారాణి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అలీమ్, హిదాయత్, ఎస్ఎంసీ చైర్మన్లు మగ్దూంఅలీ, టైలర్ అజ్మత్‌అలీ, ఆశ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం దిగ్బంధం

మాగనూర్: ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ తలపెట్టిన రిలే దీక్షలు 18వ రోజుకు చేరాయి. మంగళవారం సమితి నాయకులు స్థానిక తహసీల్ కార్యాలయాన్ని ముట్టడించి, మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ వెంకటేశ్వర్‌గుప్తా, ఇనX చార్జి ఎంపీడీఓ శ్రీనివాసులుకు వినతిని అందించారు. కార్యక్రమంలో నర్సిములు, లక్ష్మణ్, మారెప్ప, మహాదేవ్, ఊసేనప్ప తదితరులున్నారు.

నర్వలో: ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అధికారులకు బయటకు పంపి తాళం వేసి కార్యాలయం ముందు బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు సమితి ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె వెంకటయ్య, నాయకులు శ్రీనివాసులు, రమేష్, రాజు, చిత్రసేన, రామాంజి, నర్సింహా, విజయ్, వెంకటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పెద్దాసుపత్రి ప్రక్షాళన

- దుమ్మా కొట్టిన సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం
- సూపరింటెండెంట్, ఆర్‌ఎంఓలపై వేటు

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ప్రక్షాళనకు కలెక్టర్ ఇ.శ్రీధర్ శ్రీకారం చుట్టారు. మంగళవారం ఏరియా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన నిర్వహణా లోపాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారికి హెచ్చరికలు జారీ చేశారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై సూపరింటెండెంట్‌తో సహా ఏరియా ఆస్పత్రి ఆర్‌ఎంఓలపై కూడా వేటు వేశారు. వారి స్థానంలో కొత్త వారిని నియమిస్తూ అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఆస్పత్రిలో కొందరు డాక్టర్లు, సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ఇటీవల వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే.

విధుల్లో ముగ్గురే వైద్యులు

హెడ్‌నర్స్, ఏఎన్ఎంల మధ్య వివాదం కారణంగా తమకు సరైన వైద్యచికిత్సలు అందడం లేదని గతంలో గర్భిణులు ధర్నా, రాస్తారోకో చేసిన విషయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో జిల్లా ప్రధాన ఆస్పత్రిపై దృష్టి కేంద్రీకరించిన కలెక్టర్ ఇ.శ్రీధర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ జిల్లా ఆస్పత్రిని సందర్శించిన సమయంలో 15మంది డాక్టర్లకు గాను కేవలం ముగ్గురు మాత్రమే విధుల్లో ఉన్నట్లు తేలింది. పారిశుధ్య పనులు, ఆస్పత్రి నిర్వహణ, దుప్పట్లు శుభ్రం చేయడం వంటి అంశాలను కూడా వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసర సమయాల్లో వైద్యచికిత్సలు అందించేందుకు 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన ఆదేశించారు.



నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రి

సూపరింటెండెంట్‌పై వేటు

ఏరియా ఆస్పత్రి నిర్వహణ, వైద్యుల పనితీరు సక్రమంగా లేకపోవడానికి సూపరింటెండెంట్ మాలతి, ఆర్‌ఎంఓగా పనిచేస్తున్న నాగభూషణ్‌ల పనితీరే కారణమని గుర్తించిన కలెక్టర్ ఇ.శ్రీధర్ చర్యలకు ఉపక్రమించారు. సూపరింటెండెంట్ బాధ్యతల నుంచి డాక్టర్ మాలతిని తప్పించి రాకేష్‌ను ఇన్‌చార్జిగా నియమించారు. ఆర్‌ఎంఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నాగభూషణ్‌పై కూడా వేటు పడింది. ఆయన స్థానంలో వెంకటాచలంను నియమించారు. జిల్లా ఆస్పత్రిలో సిబ్బంది పనితీరును మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. డాక్టర్లు, వైద్య సిబ్బందిలో జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. రోగులపై సిబ్బంది సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని 24 గంటల పాటు షిఫ్టులవారిగా వారికి అందుబాటులో ఉండి వైద్యశాఖకు మంచిపేరు తేవాలని ఆదేశించారు. బాధ్యతారాహితంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ కూడా ఉన్నారు.

గొల్ల, కురుమలు ఆర్థికంగా రాణించాలి

- మాచినేనిపల్లిలో గొర్ల పంపిణీలో మంత్రి జూపల్లి కృష్ణారావు



మాచినేనిపల్లిలో గొల్ల కురుమలకు గొర్లను అందిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ : గొల్ల, కురుమలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని మాచినేనిపల్లి గ్రామంలో మంగళవారం మంత్రి గొల్ల, కురుమలకు సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వారినుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గొల్ల కురుమలకు సబ్సిడీపై గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాలు ఆర్థికంగా రాణించాలని మంత్రి పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం రైతులకు సాగునీరు పుష్కలంగా అందిస్తోందని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికోసం కృషిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. మాచినేనిపల్లిలో 20యూనిట్ల గొర్లను పంపిణీ చేశామన్నారు. 2వ విడతలో కూడా గొర్ల కురుమలకు పూర్తిస్థాయిలో గొర్లను అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిరంజన్ రావు, జడ్పీటీసీ హనుమంత్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎక్బాల్, రహీంపాష, కోట్ల సురేందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు బాలుడి మృతి

- చికిత్స పొందుతున్న తల్లి



పాముకాటుకు మృతి చెందిన బాలుడు చోటు

కొత్తకోట: పాముకాటుకు కొడుకు మృతి చెందిగా తల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామనాంతపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన పాతిమా పాష దంపతులు నలుగురు పిల్లలతో కలిసి సోమవారం రాత్రి అద్దె ఇంట్లో నిద్రిస్తున్నారు. మంగళవారం ఉదయం చిన్నబ్బాయి చోటు (7), తల్లి ఫాతిమా అస్వస్థతకు గురై నిద్రమత్తులోనే ఉన్నారు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఇద్దరినీ కొత్తకోట అసుపత్రికి తరలించారు. అప్పటికే చోటు మృతి చెందినట్లు డాక్టరు చెప్పారు. నోటినుంచి నురుగు రావడంతో పాముకాటు వేసిందని భావించారు. అంతలోనే ఫాతిమా సైతం అస్వస్థతతో కింద పడింది. ఇద్దరికి పాము కాటు వేసి ఉంటుందనీ తల్లినైనా బతికించుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. గ్రామస్థుల సమాచారం మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు చోటును పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. తల్లి పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉందని తెలిసింది.

కాలువలో పసికందు మృతదేహం

నాగర్‌కర్నూల్ క్రైం : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ కాలనీ మురుగుకాల్వలో మగ శిశువు మృతదేహాన్ని పందులు తీసుకెళ్తుండగా స్థానికులు ఎండీగౌస్, ఎండి అఫ్జల్ అలీలు మంగళవారం గుర్తించారు. వెంటనే పందులను తరిమివేసి విషయాన్ని స్థానిక వీఆర్వో నాగయ్య దృష్టికి తీసుకెళ్లారు. వీఆర్వో ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. శిశువు మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు.

వికలాంగుడికి వైద్యం చేస్తామని రూ.24వేలు బురిడీ



వికలాంగుడి తండ్రి జుట్ల రాజు

కృష్ణ: ఆయుర్వేద వైద్యం చేస్తామని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తు లు వికలాంగుడికి బురిడీ కొట్టిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణ మండలం హిందూపూర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడు జుట్ల రాజు కథనం మేరకు.. తన కుమారుడు ఏడేళ్ల శివప్రసాద్ మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం తెల్లవారు జామున తన నివాసానికి చేరుకొని ధన్వంతరి ఆయుర్వేదం మందులతో చికిత్స చేసి పూర్తిగా నయం చేస్తామని నమ్మబలికారు. ధన్వంతరి ఆయుర్వేదంతోపాటు ఉచితంగా పరికరాలు అందిస్తామని, 4నెలలకు సరిపడా మందుల కోసం రూ.24వేలు ఇవ్వాలని చెప్పారన్నారు. వారిని నమ్మి తాను రూ.24వేలు అందించగా, ఆ డబ్బును తన కుమారుడి పైనుంచి దిష్టి తీసి బ్యాగులో వేసుకున్నారన్నారు. అనంతరం వారి బ్యాగులోంచి ఏదో పౌడర్ తమవైపు చల్లడంతో మాట రాలేదని, చూస్తుండగానే డబ్బులు తీసుకొని ద్విచక్ర వాహనంపై నుంచి పరారయ్యారని లబోదిబోమన్నారు. తేరుకుని వారి ఆచూకీకోసం వెతకగా అప్పటికే పరారయ్యారన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపారు.

జేపీఎన్ సీఈలో నేడు గ్రాడ్యుయేషన్ డే



మాట్లాడుతున్న జేపీఎన్ సీఈ చైర్మన్ కె.ఎస్.రవికుమార్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : ప్రస్తుత (2017) విద్యాసంవత్సరంలో బీటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు జేపీఎన్ సీఈ చైర్మన్ కె.ఎస్.రవికుమార్ తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని జేపీఎన్ సీఈలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్టిఫికెట్ల ప్రదానోత్సవం కార్యక్రమానికి సంబంధించి గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జేపీఎన్ సీఈ కళాశాలలో ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ అకడమిక్ ఫర్‌స్కిల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుజీవ నాయర్ హాజరవుతున్నట్లు తెలిపారు. వారి చేతులమీదుగా విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టా అందజేయనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో కళాశాల కార్యదర్శి వెంకటరామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి, ప్లేస్‌మెంట్ అధికారి సాయికృష్ణ పాల్గొన్నారు.

కేఎల్ఐ ద్వారా సాగునీరందిచాలి

కోడేర్: జొన్నలబొగుడ లిఫ్ట్ ద్వారా, జనుంపల్లి, తీగలపల్లి గ్రామాలకు కేఎల్ఐ కాల్వల ద్వారా సాగునీరందించాలని మాజీ ఎంపీపీ శేషన్న జనుంపల్లి సర్పంచ్ భాగ్యమ్మ, తీగలపల్లి సర్పంచ్ నిరంజనమ్మ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. జొన్నలబొగుడ లిఫ్ట్‌ద్వారా మండలంలోని అనేక చెరువులు, కుంటలు నింపుతున్నా తమ గ్రామాలకు నింపడంలేదని, ఇప్పటికైనా నింపకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

సినిమా సమాచారం

వెంకటేశ్వర: గౌతంనంద
సత్యసాయి : ఫిదా

అందని బీఎస్ఎన్ఎల్ నెట్ సేవలు

కోడేర్: మండల కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ సేవలు గత 15 రోజులుగా నెట్ సౌకర్యం లేక తహసీల్దార్, మండల పరిషత్, వెలుగు, వివిధ కార్యాలయాల్లో పనులు కాక అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ పనులకోసం వచ్చే ప్రజలు పనులు కాక నిరాశతో వెనుదిరిగి వెళుతున్నారు. బీఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి నెట్ సౌకర్యం కల్పించి తమ అవసరాలను తీర్చాలని కోడేర్ ప్రజలు కోరుతున్నారు.

నేడు ఏబీవీపీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్

కొల్లాపూర్ : ఏబీవీపీ అధ్వర్యంలో బుధవారం ఛలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు ఆ పరిషత్ తాలూకా కన్వీనర్ మెంటే శివకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 3 సంవత్సరాలు కావస్తున్నా పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఫీజులు విడుదల చేయలేదని పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేసి ఖాళీగా వున్న లక్ష ఉద్యోగాల భర్తీచేపట్టాలని, 30 యాక్టును రద్దుచేయాలని కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు మెంటె శివకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

పెంచిన జీతాలు పంపిణీచేయాలి

పెంట్లవెల్లి : పెంచిన ఆశ కార్యకర్తలు జీతాలు వెంటనే పంపిణీచేయాలని సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఈశ్వర్, కురుమయ్య, ఆశ కార్యకర్తలు చెన్నమ్మ, శారద, సుజాత, వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ కార్యకర్తల జీతాలు 6 వేలకు పెంచుతున్నామని ఆర్భాటంగా చెప్పి ఇంతవరకూ పంపిణీచేయలేదన్నారు. వెంటనే వారికి పెంచిన జీతాలు విడుదలచేయాలని డిమాండ్‌చేశారు.

కొల్లాపూర్‌లో : పెంచిన ఆశ కార్యకర్తలు జీతాలు వెంటనే విడుదల చేయాలని కొరుతూ మంగళవారం సీపీఎం డివిజన్ కార్యదర్శి డి.ఈశ్వర్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. వెంటనే ఆశ కార్యకర్తల న్యాయమైన సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన తప్పదనిఈశ్వర్ పేర్కొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేయాలని తహసీల్దార్‌కు వినతి

పెద్దకొత్తపల్లి : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దుచేసి పాతవిధానాన్ని వర్తింపచేయాలని టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలోమంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో నియమించబడిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సీపీఎస్ విధానంలోనే పలువురు రిటైరయ్యారని, వారికి స్వల్పమొత్తంలో బెనిఫిట్స్ అందాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల సీపీఎస్‌ను రద్దుచేసి ఉద్యోగులందరికీ పాత విధానాన్ని వర్తింపజేయాలని వారు వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో ఆ యూనియన్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి నారాయణ, నాయకులు ఆంజనేయులు, పోషన్న, సురేందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత విధానాన్ని వర్తింపచేయాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి వివిధ సంఘాల నాయకులు మంగళవారం తహసీల్దార్ వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకంలో ఫండ్ మేనేజర్‌కు నికరంగా నిధులు జమచేయ బడుతున్నాయి కానీ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రిటైర్‌మెంట్ పెన్షన్ చెల్లింపునకు గ్యారెంటీ లేదన్నారు. పెన్షన్ పొందటం ఉద్యోగి హక్కు అని సుప్రీంకోర్టు 1980లో తీర్పునిచ్చిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్, రాముడు, రాజేశ్వర్, సురేష్, వెంకటస్వామి, మంజుల, సతీష్ కుమార్ అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రద్దయిన బస్సులను నడపాలని రాస్తారోకో



బస్సును నడపాలని ఆందోన చేస్తున్న విద్యార్థులు

కోడేర్: రద్దయిన బస్సులను వెంటనే నడపాలని కోడేర్ మండలం రాజపూర్ గ్రామంలో విద్యార్థులు మంగళవారం ధర్నాచేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కొల్లాపూర్ డిపోనుండి ఉదయం 7గంటలకు వనపర్తికి బయలుదేరే బస్సు ను 4నెలల క్రితం రద్దుచేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వారం కిత్రం ధర్నా చేపట్టినా డీఎం స్పందించపోవడంతో మళ్లీ ధర్నా చేపట్టామన్నారు. విషయం తెలుసుకున్న డీఎం రేపటినుంచి బస్సును నడిపేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.

నిలువనీడలేదు

- బస్టాండ్‌లేక ప్రయాణికుల అగచాట్లు



పెద్దకొత్తపల్లిలో ఎండలో నిలబడిన ప్రయాణికులు

పెద్దకొత్తపల్లి: పది, ఇరవై ఏళ్ల కాదు.. మండల వ్యవస్థ ఏర్పడినప్పటినుంచి పెద్దకొత్తపల్లిలో బస్టాండ్ లేక ప్రయాణికుల అవస్థలు చెప్పనలవికావు. నాగర్‌కర్నూల్, వనపర్తి, కొల్లాపూర్, అచ్చంపేటల మీదుగా వెళ్లే నాలుగు ప్రధాన కూడళ్లు కలిసిన పెద్దకొత్తపల్లి చౌరస్తాలో బస్టాండ్ లేక వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లికి ప్రతి రోజు వివిధ గ్రామాల నుంచి వేలాది మంది వచ్చి వెళ్తుంటారు. వారికి నిలవ నీడ లేక ఎండ, వాన, చలిలోనే బస్సుల కోసం ఎదురుచూడాల్సివస్తోంది. బస్టాండ్ నిర్మాణం కోసం 1991లో 50లక్షల రూపాయలు మంజూరైనా స్థలం లేకపోవడంతో ఆ నిధులు వెనక్కు వెళ్లాయి. అంతేకాక బస్సులు నిలిచే చోట తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులకు దప్పిక వేస్తే టీ తాగితే కానీ మంచినీళ్లు దొరకని పరిస్థితి నెలకొంది. బస్టాండ్ సౌకర్యం లేక వానాకాలంవర్షానికి తడుస్తూ, వేసవిలో ఎండ తీవ్రతకు గురవుతూ, చలి కాలంలో చలికి గజగజవణుకుతూనే బస్సుల కోసం ఎదురుచూస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సంబంధిత శాఖ అధికారులు బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

తాగు నీటి వసతి కల్పించాలి



బస్టాండ్ చౌరస్తాలో తాగు నీటి వసతి లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చౌరస్తాలో తాగు నీగొ సౌకర్యం కల్పించాలి.

- శివ, దేవలతిర్మలాపూర్

మరుగుదొడ్లు నిర్మించాలి



పెద్దకొత్తపల్లి బస్టాండ్ చౌరస్తాలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే వాటి నిర్మాణం చేపట్టి మహిళల ఇబ్బందులను తొలగించాలి.

- సురేష్ యాపట్ల

'ఎస్సీ వర్గీకరణ చేయాలి'

పెద్దకొత్తపల్లి : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో గత నెల 7న ప్రారంభించిన రిలే నిరాహారదీక్షలు సోమవారంతో ముగిశాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ, మాదిగ ఉప కులాలకు విద్య, ఉద్యోగ, సాంఘిక సంక్షేమ రంగాల్లో న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజమౌళి, తాలుకా నాయకుడు నాగులపల్లి లక్ష్మ య్య, మండల నాయకులు రామకృష్ణ, బుడ గజంగాల రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.కృష్ణయ్య, మండల అధ్యక్షుడు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

'మైనింగ్ పనులను నిలిపివేయాలి'

పెద్దకొత్తపల్లి : సింగోటం గ్రామ సమీపంలో బొల్లిగట్టు దగ్గర జరుగుతున్న మైనింగ్ పనులను తక్షణమే నిలిపివేయాలని సీపీఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బాలనర్సింహ మంగళవారం డిమాండ్‌చేశారు. బొల్లిగట్టు దగ్గర చేపట్టిన మైనింగ్ పనులవల్ల శ్రీవారి సముద్రం చెరువుకట్ట దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. మైనింగ్ పర్మిషన్లను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని బాలనర్సింహ హెచ్చరించారు. అలాగే పాలమూర్-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోనున్న వారందరికీ ఎకరాకు రూ.12 లక్షలచొప్పున పరిహారంతో పాటు ఇంటికొక ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏసయ్య, సీపీఐ పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాసులు, నాయకులు టి నర్సింహ్మ, లక్ష్మణ్ స్వామి, మజీద్‌ఖాన్ పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

కొల్లాపూర్ : రామాపురం పాఠశాలలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. హెల్త్‌సూపర్‌వైజర్లు రాంమోహన్, రమేష్, రామాపురం సర్పంచ్ బాలరాజులు మాట్లాడుతూ తల్లిపాలలో దొరికే పోషకాల గురించి గర్భిణులు, విద్యార్థులకు వివరించారు. పిల్లలకు డబ్బాపాలు వద్దని తల్లిపాలే శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శంకర్, ఏఎన్ఎం సరళ, అంగన్‌వాడీలు, రేవతి, లక్ష్మి రామకిష్టమ్మ, ఆశవర్కర్లు సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో రక్షాబంధన్

పెంట్లవెల్లి : మంచాలకట్ట గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినిలు తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాఖీ కట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్, సుచరిత, విజయలక్ష్మి, సీపీఎం మండల కార్యదర్శి కురుమయ్య పాల్గొన్నారు

పెద్దకార్పుముల ఉన్నత పాఠశాలలో



పెద్దకారుపాముల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు రాఖీలు కడుతున్న విద్యార్థినులు

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని పెద్దకార్పుముల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎబివిపి అధ్వర్యంలో రాక్షబందాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రాఖీలు కట్టి, సొదర, సొదరుల అనురాగాన్ని అప్యాయతను చాటుకున్నారు. కార్యక్రమంలో ఎబివిపి నాయకుడు మెరుగు రాజు, సిద్ధార్థ, శివ, రాము, మల్లెష్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	: 9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

మంచాలకట్ట గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- సర్పంచ్ ఉసేన్



పెంట్లవెల్లి : మంచాలకట్ట గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని సర్పంచ్ ఉసేన్ తెలిపారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

గ్రామ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

గ్రామస్థులు, వార్డు సభ్యులను కలుపుకొని అన్ని సమస్యలు పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తున్నాము.

తాగునీటి సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తున్నారు..?

గ్రామంలో తాగునీటి సమస్య వేసవి కాలంలో కొంతవరకు ఇబ్బందిగా వున్నది. తాగునీటి సమస్య తీర్చేందుకు బోరువేశాము. ప్రస్తుతం గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూస్తున్నాం.

గ్రామంలో పారిశుధ్య పనులు చేపడుతున్నారా ?

గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపడుతున్నాం. వర్షాకాలం కావడంతో గ్రామంలోని వీధులగుండా ఎక్కడా చెత్తాచెదారం పేర్కొనకుండా చర్యలుతీసుకుంటున్నాం.

గ్రామంలో సీసీ రోడ్లు వేశారా ?

గత సంవత్సరం పుష్కరాల సమయంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామంలో అన్ని వీధుల్లో సిమెంట్‌రోడ్లు వేశాం. మిగిలిన చోట్ల కూడా సీసీరోడ్లు వేసేందుకు కృషిచేస్తున్నాం.

నేడు కలెక్టరేట్ ముట్టడి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	గౌతమ్ నంద
వెంకటాద్రి	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర గోల్డ్	నిన్నుకోరి..
శ్రీనివాస	నక్షత్రం
మహేశ్వరి	బుడ్డారెడిపల్లి బ్రేకింగ్ న్యూస్
శ్రీకృష్ణ	ముబారకన్

మురుగో.. మురుగు

- డ్రైనేజీ లేక అవస్థలు
- దుర్గంధ భరితంగా కాలనీ
- రోగాల బారిన ప్రజలు
- పట్టించుకోని అధికారులు

బృందావన కాలనీ(మెట్టుగడ్డ): ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఆ కాలనీలో డ్రైనేజీ బాధలు స్థానికులను వేధిస్తున్నాయి. కాల్వలు లేకపోవడంతో మురుగు నీరంతా రోడ్లపై పరుగు తీస్తోంది. అంతేకాకుండా రోడ్లు కూడా అధ్వానంగా మారాయి. గుంతలమయంగా మారిన రోడ్లపై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. లక్ష్మీనగర్ కాలనీ పరిధిలోని బృందావనకాలనీ జనం సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.

● పట్టణంలోని 2వ వార్డు లక్ష్మీనగర్ కాలనీ పరిదిలో గల బృందావన కాలనీ ప్రస్తుతం దినదినాభివృద్ధి చెందుతోంది.కాలనీ రైల్వే పట్టాలకు పక్కన ఉండడంతో ఎవరు అక్కడికి రావడానికి సాహసించడంలేదు. కాని ఇటీవల ఓ రియల్టర్ పక్కనే భారీగా వెంచర్ వేయడంతో ప్రస్తుతం ఆ ప్రాంతానికి డిమాండ్ పెరిగింది. దీంతో చాలా మంది అక్కడ ప్లాట్లు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకుంటున్నారు. దాదాపు 40 ఇండ్ల వరకు కొత్తగా నిర్మించుకున్నారు. అయితే రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టలేదు. తాజాగా ఆ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణ పనులు సాగుతున్నాయి. అయితే అదే ప్రాంతంలో ఉన్న అరుంధతి భవనం పక్కనే ఉన్న వీధిలో డ్రైనేజీ కాల్వలు, రోడ్లు నిర్మించలేదు. దీంతో ఇండ్ల నుంచి వచ్చే మురుగు నీరంతా రోడ్లపై పారుతుంది. గత కొన్నాళ్లుగా కాలనీవాసులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇండ్ల నుంచి వచ్చే మురుగునీరంతా రోడ్లపై నిలుస్తోంది. అక్కడ కుంటలాగా మారి కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా ఉంది. అంతేకాకుండా ఈప్రాంతం అంతా దుర్గంధంగా మారుతోంది. పందులు అక్కడే వచ్చి తిష్ట వేస్తున్నాయి. దీంతో రోడ్లు కూడా అధ్వానంగా మారాయి. ఎక్కడ చూసినా రోడ్లపై గుంతలు కనిపిస్తాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. రోడ్లపై వాహనాలు నడపలేక, నిలిచిఉన్న మురుగునీటి కంపు తట్టుకోలేక నానా అవస్థలు పడుతున్నారు.



రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ నీరు

● త్వరలోనే డ్రైనేజీలు నిర్మిస్తాం..:

బృందావన కాలనీలో కొన్ని నెలలుగా దాదాపు రూ. 40 లక్షలతో డ్రైనేజీ కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నాం. కొన్నిచోట్ల ఇంకా పనులు ప్రారంభించలేదు. అయితే అరుంధతి భవనం పక్క న డ్రైనేజీ సమస్య ఉన్న మాట వాస్తవమే. మురుగు నీటిని పక్కనే ఉన్న కాల్వలోకి పంపించాల్సి ఉంది. అదేవిధంగా సీసీ రోడ్డు వేయించాలి. వచ్చే బడ్జెట్‌లో దీని ప్రతిపాదన పెట్టిస్తాం. అప్పటి వరకు ఆగకుండా త్వరలోనే పనులు పూర్తి చేసి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- కోరమోని జ్యోతి, 2వ వార్డు కౌన్సిలర్



టమాట	40	క్యాప్సికమ్	44
వంకాయ	34	దొండకాయ	30
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	48	బిర్నీస్	44
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	34	చామగడ్డ	40
చౌళకాయ	30	ఆలుగడ్డ	16
క్యాబేజి	20	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	16

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

21 మంది ఎస్సైలకు స్థానచలనం

● ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ రెమా రాజేశ్వరి

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లాలో 21మంది ఎస్సైలకు స్థానచలనం కలిగింది.ఇందులో పలువురు దీర్ఘకాలికం గా విధులు నిర్వర్తిస్తున్న వారు కాగా, మరికొందరు అటాచ్ లో ఉండగా వారికి రెగ్యులర్ పోస్టులు కేటాయించారు. వీఆర్‌లో ఉన్న కొందరికీ పోస్టింగ్ ఇచ్చారు. ఈమేరకు మంగళవారం ఎస్పీ రెమారాజేశ్వరి ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్సై పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
పి.సత్యనారాయణ	మహ్మదాబాద్ అటాచ్	మహ్మదాబాద్
వై.యాదగిరి	వీఆర్	నారాయణపేట ఎస్సై -2
ఎస్‌కే అన్వర్‌హుస్సేన్	భూత్పూర్	డీఎస్‌బీ మహబూబ్‌నగర్
డి.రాంబాబు	మ.నగర్ ట్రాఫిక్ అటాచ్	ట్రాఫిక్ రెగ్యూలర్
జి.వెంకటనారాయణ	మాగనూర్ అటాచ్	మాగనూర్ రెగ్యూలర్
జి.విజయ్‌కుమార్	ఊట్కూర్ అటాచ్	ఊట్కూర్ రెగ్యూలర్
డి.రాములు	మ.నగర్ మన్ టౌన్ అటాచ్	మన్ టౌన్ రెగ్యూలర్
పి.సాయికుమార్	డీటీసీ అటాచ్	డీటీసీ రెగ్యూలర్
పి.పరుశురాం	డీటీసీ అటాచ్	డీటీసీ రెగ్యూలర్
ఎం.రవికుమార్	డీటీసీ అటాచ్	డీటీసీ రెగ్యూలర్
ఎన్ .మధుసూదన్ గౌడ్	జడ్చర్ల	నారాయణపేట
మైనోద్దీన్	రాజాపూర్ అటాచ్	జడ్చర్ల
బి. అశోక్‌కుమార్	అటాచ్ మూసాపేట	దేవరకద్ర
కె.శ్రీనివాస్	అడ్డాకుల	భూత్పూర్
వై. నరేందర్	మద్దూర్	మూసాపేట
వి. శ్రీనివాస్‌రావు	మ.నగర్ ట్రాఫిక్	మద్దూర్
టి. మల్లారెడ్డి	కోస్గి	రాజాపూర్ అటాచ్
జె. కృష్ణయ్య	భూత్పూర్	కోస్గి
ఆర్. మధుసూదన్	నర్వ అటాచ్	అడ్డాకుల
కే. శివకుమార్	మ.నగర రూరల్	నర్వ
డి. నర్సయ్య	వీఆర్	మ.నగర్ రూరల్ ఎస్సై-2

'ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు'

మహబూబ్‌నగరవిద్యావిభాగం: విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని ప్రముఖ సైకాలజిస్టు యండమూరి రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమాలాగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో పదవతరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మనోహర్‌రెడ్డి, శ్రీకరి ఫౌండేషన్ అధ్యక్షుడు మెట్టుకాడి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

'యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయండి'

మహబూబ్‌నగర్ కలెక్ట రేట్: జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖానాపూర్, వెల్లుర్, పోలెపల్లి, ఉదండాపూర్, కిష్టారం, తీగలపల్లి, కారుకొండలో జరుగుతున్న ఆర్అండ్ఆర్ పనుల పురోగతిపై సమీక్షించారు. కార్యక్రమంలో జేసీ శివకుమార్‌నాయుడు, నారాయణపేట సబ్‌కలెక్టర్ కృష్ణఆదిత్య, ఆర్‌డీఓ లక్ష్మీనారాయణ, సర్వే ల్యాండ్, ఎస్సీఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ , తహసీల్దారులు, అధికారులు పాల్గొన్నారు.

వృద్ధుల హక్కులపై అవగాహన కల్పించాలి

చట్టపరంగా వృద్ధులు పొందే హక్కులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం అంబేద్కర్ కళాభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. కుటుంబంలో ఒకరిని ఒక్కరూ గౌరవించుకుంటూ హాయిగా జీవనం సాగించాలన్నారు. వయోవృద్ధులు ప్రభుత్వపరంగా ఏఏ సౌకర్యాలు పొందవచ్చో వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి రాధ, జిల్లా న్యాయసేవ సెక్రటరీ యన్ . శ్రీవిద్యా, మహిళా, శిశు సంక్షేమ అధికారి గోవిందరాజులు, వయోవృద్ధుల సంఘం అధ్యక్షుడు జగపతిరావు, టీఎన్ జీఓఎస్ ఫోరం నర్సింహులు, సాయన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'మొక్కలకు జియోట్యాగింగ్ చేయాలి'

రాజేంద్రనగర్: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నాటిన మొక్కలకు జియోట్యాగింగ్ చేయించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ కలెక్టర్‌ను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలకు సంబంధించి సూచనలు, సలహాలను ఇచ్చారు.

'లేబర్ రూంను మోడల్‌గా తీర్చిదిద్దుతాం'

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): ఆస్పత్రిలో లేబర్ రూంను అత్యాధునిక సౌకర్యాలతో మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రాంకిషన్ అన్నారు. మంగళవారం లేబర్‌రూం ఆధునీకరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా టీఎస్ఎంఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో ఆయన మాట్లాడారు. లేబర్‌రూం, అబ్జర్వేషన్ రూంలను ఆధునీకరించడం, కొత్తగా 10 పడకలతో మదర్ అండ్ చైల్డ్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈఈ పాండురంగా విఠల్, డీఈ రామచంద్రుడు, ఏఈ సాయి మురారి పాల్గొన్నారు.

'శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి'

మహబూబ్‌నగర్ టౌన్: హౌజింగ్ బోర్డు, ఏనుగొండ పరిధిలో శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని హౌజింగ్‌బోర్డు కాలనీవాసులు కోరారు. మంగళవారం ఆర్డీఓ వి.లక్ష్మీనారాయణను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఆర్డీఓను కలిసిన వారిలో వార్డు కమిటీ అధ్యక్షుడు బ్రహ్మాచారి, సభ్యులున్నారు.

'మార్షల్ ఆర్ట్స్‌కు ప్రాధాన్యం'

మహబూబ్‌నగర్ క్రీడలు: మార్షల్ ఆర్ట్స్‌కు ఎనలేని ప్రాధాన్యం ఉందని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఇటీవల కర్నాటకలో జరిగిన ఇండో శ్రీలంక కరాటే టోర్నీలో అండర్-13 విభాగం కటాస్ లో గ్రాండ్‌చాంపియన్ షిప్ పొందిన పట్టణానికి చెందిన ఆర్షజమీల్‌ను మంగళవారం ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో కింగోషోటోకాన్ క్లబ్‌ఫౌండర్ జహంగిర్‌పాషాఖాద్రీ, క్లబ్ ప్యాట్రన్ లక్ష్మణ్, కోశాధికారి తిరుపతయ్య, శివరాజ్ పాల్గొన్నారు.

'అంకిత భావంతో పని చేయాలి'

మహబూబ్‌నగర్‌టౌన్: అధ్యాపకులు అంకిత భావంతో పని చేయాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ సూచించారు.మంగళవారం బాలుర జూనియర్ కళాశాలలో ప్రెషర్స్‌డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, టీజీఓ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణగౌడ్, అధ్యాపకులు ఆచారి, బాల్‌నర్సింహ, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆపరేషన్ డీఈ	
మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhrajyothy)

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

ఎంవీఎస్‌లో ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం చరిత్ర (హిస్టరి) విభాగం ఆధ్వర్యంలో 76వ క్విట్ ఇండియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్విట్ ఇండియా ఉద్యమంలో గాంధీజీ తీసుకున్న (డూ ఆర్ డై)నినాదాన్ని గుర్తు చేసుకొన్నారు. కళాశాల ఇనX చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం పద్మావతి ప్రసంగించారు. కార్యక్రమంలో చరిత్ర విభాగం అధిపతి రాఘవేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గీతానాయక్, రవికుమార్, శ్రీపతినాయుడు, బాలశ్రీనివాస్, అరపాజబిక్, కళావతి, శంకర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి మనగుడి

మహబూబ్‌నగర్ టౌన్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 12 నుంచి 14 వరకు మనగుడి కార్యక్రమాలు తిరుమల తిరుపతి హిందూ ధర్మప్రచార పరిషతX ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పరిషతX కార్యక్రమ నిర్వాహకుడు ఉత్తరపల్లి రామాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలాల్లో ఈ నెల 12న దేవాలయ శుద్ధి కార్యక్రమం, 13న భజన మండలి ఆధ్వర్యంలో గ్రామ సంకీర్తన, 14న నియోజకవర్గకేంద్రాల్లో గోపూజ, ఉట్లోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు బ్లైండ్‌నెస్ ఫ్రీవిలేజెస్ కార్యక్రమం ప్రారంభం

● హాజరుకానున్న రాష్ట్ర కుటుంబ , ఆరోగ్య సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ వాకిటి కరుణ

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద 'బ్లైండ్‌నెస్ ఫ్రీ విలేజెస్' అనే కార్యక్రమాన్ని బుధవారం జిల్లాలోని మక్తల్, ఊట్కూరు, నారాయణపేట, ధన్వాడ, మరికల్, దేవరకద్ర మండలాల్లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర కుటుంబ, ఆరోగ్య సంక్షేమశాఖ కమిషనర్ డాక్టర్ వాకిటి కరుణతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొననున్నారు.

సాఫ్ట్‌బాల్‌లో రాణిస్తున్న బుడతడు

లోకల్ టాలెంట్

- స్వల్పకాలంలో రాష్ట్రజట్టులో చోటు
- ఒలింపిక్స్‌లో ఆడాలన్న లక్ష్యంతో ముందుకు
- క్రీడాకారుడు సాయియాదవ్‌ను అభినందిస్తున్న పలువురు ప్రముఖులు


పోటీల్లో సాధించిన కప్‌తో సాయియాదవ్ (ఫైల్)

బండమీదిపల్లి, (వీరన్నపేట్): పిట్టకొంచెం కూత ఘనం అన్నట్లు సాఫ్ట్‌బాల్ క్రీడలో రాణిస్తున్నాడు సాయియాదవ్. జిల్లా క్రీడామైదానంలో శిక్షణపొందుతున్న రెండునెలల్లోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా జట్టులో స్థానం సంపాదించాడు. ఇటు చదువులు... అటు ఆటలోనూ అదే దూకుడుతో ఆరునెలల్లోనే రాష్ట్ర జట్టులో చోటు సాధించాడు. ఇలానే అందరి సహకారం ఉంటే మరింత ముందుకు దూసుకెళ్లి ఒలింపిక్‌లో ఆడతానని అంటున్నాడు సాయియాదవ్. పట్టణంలోని బండమీదిపల్లికి చెందిన సాయియాదవ్ పట్టణంలోని మహబూబ్‌నగర్ గ్రామర్‌స్కూల్‌లో 7వతరగతి చదువుతున్నాడు. విద్యార్థి ఫిట్‌నెస్, ఆటలపై మక్కువను గుర్తించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, జిల్లాకేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌కు పంపిస్తున్నారు.సాఫ్ట్‌బాల్ కోచX సాధిక్ అలీతో శిక్షణ పొందుతున్నాడు. సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు సెలక్షనX లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా జట్టులో స్థానం దక్కించుకున్నాడు. అదే ఊపుతో శిక్షణ పొంది ఆరు మాసాల్లోనే నేషనల్ స్థాయిలో ఆడేందుకు రాష్ట్రజట్టులో స్థానం సంపాదించాడు. ఇటీవల తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషనX ఆధ్వర్యంలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ అండర్-10 పోటీల్లో హైదరాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, వరంగల్‌లో జరిగిన మ్యాచX లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించాడు. దీంతో నేరుగా సెలక్టర్లు అతన్ని నేషనల్‌స్థాయిలో ఆడటానికి తెలంగాణ జట్టుకు ఎంపికయ్యారు. రెండుసార్లు జట్టును విజ యం వైపు నడిపించి విన్నర్‌గా, రన్నర్‌గా గెలిపించాడు.


జిల్లా జట్టుతో సాయియాదవ్ (ఫైల్)

● ఒలింపిక్స్‌లో ఆడాలనే లక్ష్యం

నేను సాఫ్ట్‌బాల్ క్రీడలో రాణిస్తున్నానంటే అందుకు కారణం మా తల్లిదండ్రులు. కోచX సాధిక్‌అలీ ప్రోత్సాహం కూడా ఎంతో ఉంది. ప్రతి విషయాన్ని అర్థమయ్యేలా వివరిస్తాడు. మంచి సలహాలు ఇస్తాడు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. భారత జట్టులో స్థానం సంపాదించి ఒలింపిక్స్‌లో ఆడాలన్నదే నా లక్ష్యం. అందుకు ఇప్పటినుంచి కృషి చేస్తున్నా.

- సాయియాదవ్, సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడు

సైకాలజిస్టు లక్ష్మణ్‌కు ఘన సన్మానం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ లక్ష్మణ్‌ను మంగళవారం రవీంద్రభారతిలో సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సేవా సంఘం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆయన్ను పూలమాల శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ, తెలంగాణ సాంస్కృతిక శాఖ ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మనX వెంకటేశ్వర్‌రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్‌నాయక్, తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ సత్యనారాయణ, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'జీఎంఆర్‌తో యువతకు ఉపాధి'

పాలమూరు: జీఎంఆర్ వరలక్ష్మి సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్ అండ్ లైవ్‌లీహుడ్స్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు వృత్తివిద్యాకోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జీఎంఆర్ ఎక్స్‌క్యూటివ్ నరేందర్, మెప్మా పీడీ గోపాల్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మహిళా సంఘం భవనంలో ఆర్‌పీలు, టీఎల్‌ఎఫ్ అధ్యక్షుడు, మెప్మా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మామిడిపల్లి రోడ్ దగ్గర మూడునెలలపాటు వసతి, భోజనం సౌకర్యాలతో పలు విభాగాల్లో శిక్షణ ఇవ్వను న్నట్లు తెలిపారు. 18నుంచి 35ఏళ్ల వయసు కలిగిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆగస్టు 16న ఎంట్రెనXస పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి'

మహబూబ్‌నగర్‌విద్యావిభాగం: విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని టీడీపీ నియోజకవర్గ ఇనX చార్జి ఎనX పీ వెంకటేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ టీడీగుట్ట ఉన్నత పాఠశాలలో ఆయన విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనూ ఈ పాఠశాలలో చదువుకున్నానని గుర్తు చేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో నోట్‌పుస్తకాల దాత సుధాకర్,హెచX ఎం వెంకటేశ్వరగౌడ్, పీఈటీ రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిని నాయిబ్రాహ్మణులు

పాలమూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయిబ్రాహ్మణులు అభివృద్ధి చెందేందుకు మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నాయీబ్రాహ్మణ కులవృత్తులపై అవగాహన సదస్సుకు పెద్దఎత్తున జిల్లానుంచి తరలి వెళ్లారు. మంత్రులు జోగురామన్న, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఆధునిక హెయిర్ స్టైల్స్, బ్యూటిషియనX యంత్రాల ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నాయకులు పొన్నకల్ గణేష్, నిడ్జింత మల్లేష్, నారాయణ తెలిపారు.

'వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలి'

పాలమూరు: మాదిగలు, మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందేందుకు వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ కార్యదర్శి కావలి కృష్ణయ్య, పట్టణ కన్వీనర్ డంగు ఆంజనేయులు, సాయిబాబాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్ష సోమవారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానంతో పరిశోధన

- డీఎస్పీ భాస్కర్
- జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులకు శిక్షణ


సమావేశానికి హాజరైన పోలీస్‌అధికారులు (ఇనX సెట్)లో మాట్లాడుతున్న డీఎస్పీ భాస్కర్

మహబూబ్‌నగర్ క్రైం: కంప్యూటర్ ద్వారా సాధ్యపడే ప్రతి అంశాన్ని పరిశోధనకు వినియోగించుకోవాలని డీఎస్పీ భాస్కర్ అన్నారు. పోలీసు అధికారులకు ప్రత్యేక శిక్షణ నిమిత్తం హైదరాబాద్‌నుంచి వచ్చిన కంప్యూటర్ విభాగపు నిపుణులు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు విభాగానికి సంబంధించి దేశవ్యాప్తంగా ఒకేవిధమైన పద్ధతులను అమలు పరచడంతో పాటు పరిశోధన అంశాలను పరస్పరం అందిపుచ్చుకునే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే వేలిముద్రలు, నేరగాళ్ల చిత్రాలను కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయించారన్నారు. ప్రస్తుత శిక్షణ ద్వారా నేర వివరాలు మరింత వేగంగా పోలీస్ పరిశోధన అధికారులకు చేరుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశోధన, తీవ్రవాదుల కట్టడి, నేరాల నివారణలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్న విషయం గమనించాలని, ఈ కీర్తిని నిలుపుకోవడానికి ఎప్పటికప్పుడు నైపుణ్యాన్ని పెంచుకోవడానికి మరింత బాధ్యతతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో కంప్యూటర్ నిపుణులు రవూఫ్, అక్తర్, కంప్యూటర్ విభాగం జిల్లా సభ్యులు రియాజ్, రాజేశ్వర్‌రెడ్డి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలి

● సూపరింటెండెంట్‌కు శానిటేషనX సిబ్బంది వినతి

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): వేతనాలు ఇప్పించాలని కోరుతూ మంగళవారం జనరల్ ఆస్పత్రి శానిటేషనX సిబ్బంది సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషనX కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణయ్య మాట్లాడుతూ మూడు నెలలుగా సాయిసెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకులు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అదేవిధంగా అగ్రిమెంట్‌లో 62మంది సిబ్బందిని చూపించి రూ. 7.72 లక్షలు నెలకు ప్రభుత్వం నుంచి పొందుతున్నారని, కాని కేవలం 38 మందిని మాత్రమే నియమించి వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన సూపరింటెండెంట్ ఏజెన్సీ నిర్వాహకులను పిలిపించి మాట్లాడారు. ఇకపై ఒక్కరోజు వేతనం ఆలస్యమైనా ఏజెన్సీని తొలగించేందుకు సిఫారసు చేస్తానని ఆయన హెచ్చరించారు.

'సామాజిక న్యాయమే జయశంకర్ ఆశయం'

పాలమూరు యూనివర్సిటీ: సామాజిక న్యాయం సాధికారతే జయశంకర్ ప్రధాన ఆశయమని న్యాయవాది బెక్కెం జనార్దనX అన్నారు. మంగళవారం పీయూలో బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో 'ఆచార్య జయశంకర్ ఆలోచన విధానం- తెలంగాణ రాష్ట్ర పునః నిర్మాణం యువత పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు డిమాండ్లతోనే తెలంగాణ ఉద్యమం నడిచిందని వాటిని సాధించే దిశగా ప్రయత్నాలు జరగాలన్నారు. కార్యక్రమంలో పీయూ ప్రిన్సిపాల్ శ్రీనాథచారి, అధ్యాపకులు గూడూరు మనోజ, భాస్కర్, భూమయ్య, గాలెన్న, బీసీ మేధావుల సంఘం అధ్యక్షుడు పాండురంగం, కార్యదర్శి ప్రభాకర్,కోదండపాణి, సాయికుమార్ పాల్గొన్నారు.

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!





బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.



అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్ట్రాన్, మారె ది డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.

సందడే సందడి


ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.



ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హహహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకంటే థాయ్‌లో 'హ' అంటే ఐదు అని అర్థం. హహహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాస్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాకియవెల్లి
సి) ఇండియన్ షేక్స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్పియర్

11. నిరక్షరాస్యత : విద్య :: వరద : --------
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.

Panditi Meenakshi Pavan
Senior Faculty



Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. ADG: CFI :: MPS: ---------
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. FDB: HFD :: NLJ : ------------
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. FAME: JEQI :: LOVE: -------
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. JOY: MQZ :: KNR : -----------
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. KIG : MMM :: MLK : ----------
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. HEN : FCL :: IHG: ----------
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. FENR: DILV :: SALT : ------------
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. TRK: QPJ :: NKF : ---------
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. BOLD: CQOH :: KITE : ----------
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. MNR: GJP :: KPT : ---------
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. NF: SK :: GJ : ----------
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. RKNI : NHLH :: KIND : ---------
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. NRKI : JUIJ :: TFNK : ---------
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్ స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఓఐసిఎల్

ఓరియంటల్ ఇన్ స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఓఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చురీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం ఐదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబేషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డ్‌కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైస్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజీ
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్ టిబిజిఆర్ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్ టిబిజిఆర్ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR INORBIT MALL ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR RK COMPLEX ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR CENTRAL MALL సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR FORUM MALL ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX GVK జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
BIG Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis KUKATPALLY మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - MALKAJGIRI CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్
ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
MIRAJ మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
BVK MULTIPLEX L.B.NAGAR విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS WARANGAL ఎస్2 సినిమాస్ - వరంగల్

సంధ్య 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్


పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
SVC **సంగీత** 70 ఎంఎం ఎ/సి - రామచంద్రాపురం
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
శ్రీరాములు 70 ఎ/సి - మూసాపేట
లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
శివ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
SVR శివశక్తి 70 ఎంఎం - కాప్రా
భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్
లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
BR హైటెక్ 70 ఎంఎం - మాదాపూర్
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు
సాయిరాజా 70 ఎంఎం - ముషీరాబాద్
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర
శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ
కృష్ణ సినిమా ఎంఎం ఎ/సి - నాగారం
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
జగదాంబ 70 ఎంఎం - ఘట్‌కేసర్
జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా 70 ఎ/సి - ఆలియాబాద్
మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి - మహేశ్వరం
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం ఎ/సి నారాయణగూడ

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

- లక్ష్మీకళ - మూసాపేట్
- జిపిఆర్ - కూకట్‌పల్లి
- ఎంక్యూబ్ - అత్తాపూర్
- రాధిక ఎ/సి - కాప్రా
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- షా షహెన్‌షా - చింతల్
- మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- ఎం.పి మాల్ - కాచిగూడ
- బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
- లియోనియో - శామీర్‌పేట్
- మంజీరా మాల్ - కూకట్‌పల్లి
- CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్ - అత్తాపూర్
- కాంప్లెక్స్ - సికింద్రాబాద్
- మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- సినీటౌన్ - మియాపూర్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- శ్రీదేవిమాల్ - హన్మకొండ
- ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతీమ - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

- మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
- రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
- సంపూర్ణ 70 ఎంఎం ఎ /సి - వనస్థలిపురం
- శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - రామచంద్రాపురం
- శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట
- ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్
- రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
- రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
- శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా
- శ్రీరామ 70 ఎంఎం - బహదూర్‌పుర
- సంతోష్ 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
- స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్

- సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట
- వైజయంతి 70 ఎంఎం - నాచారం
- అలంకార్ 70 ఎంఎం - లంగర్‌హౌజ్
- సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
- విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్
- కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
- శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - చిలకలగూడ
- సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్
- యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
- శివరంజని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్
- ముకుంద్ 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

కుమార్ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Cinemax బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Cinemax లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
గంగ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాఘవేంద్ర 70 ఎ/సి - మల్కాజ్‌గిరి
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
శ్రీలత 70 ఎంఎం - రామచంద్రాపురం
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు
శ్రీసాయిపూజ 70 ఎంఎం - సూరారం
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్
సంతోష్ 70 ఎంఎం - ఇబ్రహీంపట్నం
సెలెక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

సంధ్య 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
అర్జున్ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సత్యం - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15,1.45,4.15,7.30,10.00,10.45
PVR 10.10,1.35,4.10,7.35,10.45
PVR బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR 10.10,12.45,4.20,7.15,10.50
PVR 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX 10.10,1.20,4.20,7.20,10.30
INOX 10.00,3.50,6.50,10.00
Cinemax 10.10,1.20,7.35,10.50
Cinemax ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis 10.00,4.20,7.20,10.40
Cinépolis 10.00,4.20,7.40,10.40
Cinépolis 10.10,4.10,7.30,10.45
TIVOLI సికింద్రాబాద్ - 11.00,2.45,10.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
10.00,4.20,7.30,10.20
T ఎ/సి - 11.00,2.15,6.15
ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00
MULTIPLEX ఎ/సి - 10.40,1.40,4.30
ASIAN SHAH - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15	**విజేత** ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	**వెంకటేశ్వర** - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	**కళ్యాణి** - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00	**రంగ** ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15	**సంతోష్** - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	**శారదా** ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00	**స్వప్న** కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00	**జగదాంబ** - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
శ్రీదేవి ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15	**శ్రీరామా** - బహుదూర్‌పుర 11.30,2.30,6.00,9.00	**కృష్ణ** సినిమ - నాగారం 11.30,2.30,6.30,9.30
సాయిరంగా - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	**శ్రీదేవి** ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30	**మహేశ్వరి** - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.15,6.15,9.15	**జ్యోతి** ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00	**ముకుంద్** ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.00,9.00	**రుక్మిణి** ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	**లక్ష్మి** కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	**వెంకటసాయి** - కీసర 11.00,2.00,6.00,9.00	RK Media 7799777904



CINEPRIDE లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15AM

PRASADS - 12.45PM
PVR - 05.00PM
PVR - 01.30PM
PVR - 10.30PM
INOX - 4.30PM
INOX - 11.00PM
Cinépolis - 2.00PM
Cinépolis - 3.30PM
T ఎ/సి - 11.15AM
ASIAN - 11.00AM
ASIAN - 10.50PM
Cine Planet - 11.00AM
రామకృష్ణ - వరంగల్
కిన్నెరసాని - ఖమ్మం
ఉషాప్రసాద్ - నిజామాబాద్
మహేశ్వరి - మహబూబ్‌నగర్
అలంకార్ - సూర్యాపేట
కృష్ణప్రియ - కోదాడ

N CINEMAS 9000181796

ఆర్టీసీహియర్



కల్వకుర్తి నుంచి మహబూబ్‌నగర్‌కు వస్తున్న బస్సులో విద్యార్థుల ఇబ్బందులు



పేటలో టాప్‌పై ప్రమాదభరితంగా ప్రయాణిస్తున్న విద్యార్థులు

పాఠశాల సమయాల్లో మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ అధికారులు షటిల్ బస్సులు నడపకపోవడంతో ఆయా రూట్లలో వెళ్లే బస్సుల్లోనే విద్యార్థులు ఇలా ప్రమాదభరితంగా ప్రయాణాలు చేస్తూ ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమౌతున్నారు. పేట మండలంలోని సింగారం, శేర్నపల్లి, బోయిన్‌పల్లి, లక్ష్మీపూర్, కొల్లంపల్లి, అమ్మిరెడ్డిపల్లి, జాజాపూర్ తదితర గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు ఉన్నా అధికారులు పాఠశాల సమయాల్లో షటిల్ బస్సులు నడపడం లేదు. దీంతో అదే రూట్లలో వెళ్లే అరకొర బస్సుల్లో విద్యార్థులు టాప్‌మీద ప్రమాదం అంచున ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. ఏసమయంలో ఏప్రమాదం ముంచుకొస్తుందోననే భయాందోళనలో విద్యార్థులు గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందిస్తారో.. లేదో వేచి చూడాలి.

- నారాయణపేట రూరల్, మహబూబ్‌నగర్ ఫొటోగ్రాఫర్

బైకుపై ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

- **భూత్పూర్ రిజర్వాయర్ నుంచి నాగిరెడ్డిపల్లి శివారు వరకు సాగునీటి కాల్వల పరిశీలన**
- **మార్గమధ్యలో రైతులతో ముఖాముఖి**

నర్వ: మక్తల్ మండలం భూత్పూర్ రిజర్వాయర్ నుంచి నర్వ మండలం నాగిరెడ్డిపల్లి శివారు వరకుఉన్న సాగునీటి కాల్వ పొడవున మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మంగళవారం బైకుపై సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా అక్కడక్కడ కాల్వను పరిశీలిస్తు సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 28 కి.మీ. వరకు ఉన్న కాల్వను ఎమ్మెల్యే బైకుపై పర్యటించి పరిశీలించినట్లు టీఆర్ఎస్ శ్రేణులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, రాజా వర్దన్ రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, శేఖర్ యాదవ్, జనార్దన్ , రామన్ గౌడ్ ఆయా గ్రామ కార్యకర్తలు, రైతులు ఉన్నారు.



జగనపల్లె శివారులో కెనాల్ పొడవున బైకుపై వెళ్తున్న ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

భూములున్న రైతులు.. కూలీలుగా మారే దౌర్భాగ్య పరిస్థితి

- **వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్లనరసింహ**
- **వ్య.కా.సం. ఆధ్వర్యంలో జిల్లా సదస్సు**



సదస్సులో మాట్లాడుతున్న ఈర్లనరసింహ

జడ్చర్ల: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడ్తున్న నిర్వాకంతో భూములున్న రైతులు.. కూలీలుగా మారే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్లనరసింహ ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని టీఎన్జీఓ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సదస్సుకు ఆయన హాజరై, మాట్లాడారు. ప్రత్యేక ఆర్థిక మండలి కోసం, పారిశ్రామికులు పరిశ్రమలు నెలకొల్పేందుకు, నూతన ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో రైతుల నుంచి భూములను తీసుకోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా 3లక్షల70వేల మంది భూములు లేని కుటుంబాలున్నాయని గుర్తించిన ప్రభుత్వం, ఇప్పటివరకు కేవలం 10వేల ఎకరాలు మాత్రమే పంపిణీ చేశారన్నారు. ఉమ్మడి జిల్లాలోని పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయకపోవడంతో పాటు, నూతనంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి, పునరాకృతి పేరుతో లక్షల కోట్ల నిధులు దుబారా చేస్తోందని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కందాల రామకృష్ణ, సురేశ్, రైతు సంఘం నాయకులు గోవర్దన్, అల్వాల్‌రెడ్డి, బాల్‌నర్సయ్య, మహ్మద్, జంగయ్య, ఆంజనేయులు, బాలయ్య, శ్రీనివాసులు, స్థానిక నాయకులు కృష్ణయ్య, మాచారంకృష్ణయ్య, రాజు, శ్రీను తదితరులున్నారు.

31 జిల్లాల్లో రూ.64వేల కోట్ల వ్యాపారం

- **ఆంధ్రబ్యాంకు సీజీఎం, కేఎస్‌డీ శివవరప్రసాద్**



సీజీఎం శివప్రసాద్‌ను అభినందిస్తున్న బ్యాంకు సిబ్బంది

మహబూబ్‌నగర్ టౌన్: ఆంధ్రబ్యాంకు 31 జిల్లాల్లో రూ.64వేల కోట్ల వ్యాపారం నిర్వహిస్తోం టదని ఆంధ్రబ్యాంకు సీజీఎం కేఎస్‌డీ శివవరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జోనల్ కార్యాలయానికి వచ్చిన ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో 600 బ్యాంకుశాఖలు, పట్టణాలలో 330 బ్యాంకు శాఖలు ఉన్నాయన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో 80 శాఖలు ఉన్నాయని, 102 ఏటీఎం సెంటర్లు ఉన్నాయని ఈ శాఖల ద్వారా రూ.5వేల 100కోట్ల వ్యాపారం కొనసాగుతుందన్నారు. మహబూబ్‌నగర్ జోన్ పరిధిలో రూ.2204 కోట్ల వ్యాపారం ఇందులో రూ.1660 కోట్ల వ్యవసాయ రుణాలు, రూ. 441 కోట్ల చిన్నతరహా పరిశ్రమలకు రుణాలు, రూ.684 కోట్ల రిటేల్ వ్యాపారానికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. సమావేశంలో జోనల్ మేనేజర్ ధన్ రాజ్, ఏజీఎం ఎన్ ఎన్ ఎన్ రెడ్డి, అల్లాడి బుచ్చయ్య, చీఫ్ మేనేజర్లు శ్యామేల్, పరంధాములు, పట్టణ శాఖల మేనేజర్లు ప్రభు, మిన్నయ్య, రామ్‌భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువ రైతులను ప్రోత్సహించేలా ప్రణాళికలు సిద్ధం చేయండి

- **కలెక్టర్ రొనాల్డ్‌రోస్**

పాలమూరు: జిల్లాలో వ్యవసాయ, దాని అనుబంధ శాఖలలో నిర్వహిస్తున్న ప్రదర్శన క్షేత్రాలు, శిక్షణ కార్యక్రమాలు, విజ్ఞానయాత్రలకు యువ రైతులను ప్రోత్సాహించుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో కొత్తగా కిన్నోవా సాగు, చిరుధాన్యాలు, సమగ్ర వ్యవసాయం, కందిలో కొత్తరకం బీఎస్ఎన్ ఆర్, హైడ్రోఫోనిక్, గడ్డి పెంపకం, కూరగాయలు, పండ్లతోటలపై శిక్షణ కార్యక్రమం, పశుసంవర్ధక శాఖకు సంబంధించి పాల ఉత్పత్తి, మత్స్యశాఖకు సంబంధించి కేజ్‌కల్చర్ గురించి రైతులకు అవగాహన కల్పించాలని, చిన్నసన్నకారు రైతులకు నీటి లభ్యత తక్కువగా ఉన్న భూములలో ఏఏ పంటలు పండుతాయి. ఏఏ పంటలు అధిక దిగుబడి వస్తాయనేది యువ రైతులకు శిక్షణ కార్యక్రమం ద్వారా తెలియజేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆత్మ పీడీ భూక్యానాయక్, పశుసంవర్ధక శాఖ ఏడీ డా.దుర్గయ్య, మత్స్యశాఖ ఏడీ ఖదీర్‌అహ్మద్, జడ్పీ సీఈఓ కొమురయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్, జీఎం ఇండస్ట్రియల్ సురేష్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీలలో మిడ్జిల్ విద్యార్థుల ప్రతిభ




విద్యార్థులను అభినందిస్తున్న బండారు దత్తాత్రేయ

మిడ్జిల్: కలకత్తాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో మిడ్జిల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కరాటే మాస్టర్ కేశవ్ మంగళవారం తెలిపారు. గతనెల 29, 30 తేదీల్లో కలకత్తాలో జరిగిన కరాటే పోటీల్లో మిడ్జిల్ గ్రామానికి చెందిన విద్యార్థులు జూనియర్ చాయ్స్ కటాస్ విభాగంలో అవినాష్ కాంస్య పతకం, సబ్ జూనియర్ విభాగంలో జశ్వంత్‌సాయి బంగారు పథకం సాధించారన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం రాత్రి కేంద్ర కార్మికశాఖ సహాయమంత్రి బండారు దత్తాత్రేయ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అభినందించినట్లు కేశవ్ వివరించారు. మంత్రిని కలిసిన వారిలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెతిరుపతి, మిడ్జిల్ ఉప సర్పంచ్ తిరుపతితో పాటు, కరాటే మాస్టర్లు ఉన్నారు.



అరణ్యరోదన

- ఎవరికీ పట్టని ఆదివాసుల గోడు
- సమస్యల సుడిలో నల్లమల గిరిజనులు
- తరాలు మారినా మారని జీవితాలు
- ఫలితమివ్వని ఉద్యమాలు, పాదయాత్రలు
- కాగితాలకే పరిమితమైన హామీలు
- రాష్ట్రంలో 16 తెగల గిరిజనులు
- ఉమ్మడి జిల్లాలో 123 పెంటలు
- నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం



ఆదివాసీల నివాసాలు

అచ్చంపేట : ప్రపంచ వ్యాప్తంగా 75 ఆదిమ తెగలకు గాను ఉమ్మడి రాష్ట్రంలో 33 ఆదిమ తెగలు ఉండగా, తెలంగాణలో 16 తెగలను ప్రభుత్వ గుర్తించింది. అందులో ప్రధానంగా గోండు, చెంచు, కోలం, కోటి, ఫర్ధా, కోయ తెగలున్నాయి. 1940 సర్వే, 1950 నాటి రికార్డుల ప్రకారం షెడ్యూల్ ఏరియాలో 120 చెంచు పెంటలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని బఫ్ ఏరియా, కోర్ ఏరియాలలో 123 చెంచు పెంటలు ఉన్నట్లు సమాచారం. నల్లమల అభయారణ్యంలో జీవిస్తున్న ఆదివాసులకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా వారి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. తరాలు మారినా తలరాతలు మారని దయనీయ దుస్థితిలో కొట్టుమిట్లాడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పలు మార్లు చెంచు పెంటలను సందర్శించి, వారితో సమావేశమయ్యారు. సమస్యలను పరిష్కరిస్తామంటూ ఎన్నో హామీలు గుప్పించారు. అయినా ఇప్పటికీ ఫలితం శూన్యం. సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం చెంచులు ఆరు సార్లు పాదయాత్రలు చేపట్టినా ఫలితం లేకపోయింది.

నెరవేరని హామీలు

2013 ఫిబ్రవరి 8, 9 తేదీల్లో అప్పటి అసెంబ్లీ స్పీకర్ నాదేండ్ల మనోహర్ నల్లమల ప్రాంతంలోని మల్లాపూర్, అప్పాపూర్ తదితర చెంచు పెంటలను సందర్శించారు. చెంచులతో సమావేశమై వారి సమస్యలను, కష్టనష్టాలతో తెలుసుకున్నారు. చెంచు ఆవాసాల్లో సమస్యల పరిష్కారానికి వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్వయంగా స్పీకర్ ఇచ్చిన హామీలు కూడా నేటికీ నెరవేరలేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెంచుల సంక్షేమం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు చెప్తున్నా, క్షేత్ర స్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. అడవులు, పులుల సంరక్షణ, వన్యప్రాణుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు తప్ప, తమను పట్టించుకోకపోవడం బాధాకరమని చెంచులు పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం అప్పటి కలెక్టర్లు పురుషోత్తం, గిరిజా శంకర్, టీకే శ్రీదేవిలు పలుమార్లు చెంచుపెంటల్లో పర్యటించారు. పలు హామీలు ఇచ్చారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.





గతంలో చెంచు సమస్యలపై మాట్లాడుతున్న అప్పటి కలెక్టర్ పురుషోత్తం (ఫైల్)

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసులు వారి హక్కులు వారు కోల్పోతూనే ఉన్నారు. వారి రక్షణ, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి 1982లో ఆదివాసీ ప్రజల వర్కింగ్ గ్రూపుల సమావేశం నిర్వహించింది. 1990 లో సాధారణ సభ నిర్వహించింది. 1993ని ఆదివాసి సంవత్సరంగా, 1994 ఆగష్టు తొమ్మిదిని ఆదివాసీ దినోత్సవంగా, 1994 - 2004 సంవత్సలను ఆదివాసీ శతాబ్దిగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి ఏటా ఆగస్టు తొమ్మిదిన ప్రపంచమంతా ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..



ఉద్యమాల బాటలో..

● 1995లో సుండిపెంటలో నిరాహార దీక్ష ● 1996లో మాడా కార్యాలయం మన్ననూర్ వద్ద ధర్నా ● 2003లో 13 డిమాండ్లతో మహబూబ్‌నగర్‌కు పాదయాత్ర ● 2005లో విద్యుత్, త్రాగునీటి సమస్యపై వటువర్లపల్లి నుంచి మహబూబ్‌నగర్‌కు పాదయాత్ర ● 2014లో జూలై 15-19 వరకు పలు సమస్యలపై మహబూబ్‌నగర్‌కు పాదయాత్ర ● 2015లో ఏప్రిల్ 18-25 వరకు చలో సెక్రటేరియెట్ ఉద్యమం

చెంచు పెంటల్లో నిర్వహించాలి

ప్రతి ఏడాది ఆదివాసీ దినోత్సవాన్ని అమ్రాబాద్ అభయారణ్యంలోని చెంచు పెంటలలో నిర్వహించాలని చెంచు నాయకులు పలు మార్లు అధికారులకు విన్నవించారు. అప్పుడే చెంచుల స్థితిగతులు అందరికీ తెలుస్తాయని అభిప్రాయపడ్తున్నారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా చెంచుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలని కోరుతున్నారు. సమస్యల పరిష్కారం కార్యాచరణ ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మనుషులుగా గుర్తించడం లేదు



చిగుర్ల మల్లిఖార్జున్, ఆదివాసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు : నల్లమల అభయారణ్యంలో జంతువులకు ఇచ్చిన ప్రాధాన్యం చెంచుపెంటలలో దుర్భర జీవితం గడుపుతున్న చెంచులకు ఇవ్వడం లేదని, కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి పులుల సంరక్షణ పేరుతో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవి జంతువుల అభివృద్ధికి పాటుపడ్తున్నాయి కానీ కూటికి, గుడ్డకు లేక, గుడిసెల్లో దుర్భర జీవితాలు గడుపుతున్న మమ్మల్ని కొంచెం కూడా పట్టించుకోవడం లేదు. ఆదివాసీ దినోత్సవాలు ఎన్ని గడచిపోయినా ప్రయోజనం ఏంటి? మా బతుకులపై సమగ్ర విచారణ చేపట్టి, న్యాయం చేసేందుకు కృషి చేస్తేనే మా జాతి మనుగడ కొనసాగిస్తుంది.

అడవితో అనుబంధం



చిత్ర రాములు, హక్కుల సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు : అడవి తల్లి ఒడిలో జీవించడం ప్రకృతి మాకిచ్చిన వరప్రసాదమని, అడవిలో ఉండే జంతువులతో సత్సంబంధాలు కలిగి జీవిస్తున్న ఏకైక జాతి చెంచులు. అడవిలో జీవిస్తూ, పళ్ళు, ఆకులు, దుంపలు తిని బతుకుతున్నం. అడవిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నం. ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోవాలి. మా సమస్యలను పరిష్కరించాలి.

ఇంటింటి సర్వే షురూ

- పూర్తయిన రెవెన్యూ రికార్డుల పరిశీలన
- 3,18,920 మంది పట్టాదారుల నమోదు
- 1,32,000 తప్పుల గుర్తింపు
- సర్వేతో కొలిక్కి రానున్న భూముల ప్యూరిఫికేషన్ ప్రక్రియ
- రైతుల, ప్రభుత్వ రికార్డులకు తేడాలొస్తే భూముల కొలత
- ప్రజలు చైతన్యం అయితేనే ప్రక్రియ విజయవంతం

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: జిల్లాలో రెవెన్యూ ఇంటింటి సర్వే ప్రారంభమైంది. రికార్డుల పరిశీలనలో 26 రెవెన్యూ మండలాలు, 563 రెవెన్యూ గ్రామాలున్న జిల్లాలో 3,18,920 మంది పట్టాదారులు నమోదయ్యారు. మొత్తం 10,75,304 సర్వే నంబర్లు ఉన్నాయి. ఈ భూముల్లో మొత్తం 10,85,995 మంది సాగుదార్లు నమోదయ్యారు. ఖాస్రా రికార్డు ఆధారంగా జిల్లాలో రెండు మాసాల నుంచి రెవెన్యూ ప్యూరిఫికేషన్ ప్రక్రియ ఉధృతంగా సాగుతున్న విషయం తెలిసిందే. పర్మినెంట్ రిజిష్టర్, చేసాల్ రిజిష్టర్‌లతో పాటు, 1979-80లో రూపొందించిన ఓల్డ్ ఆర్ఓఆర్ రిజిష్టర్, 1989-90లో రూపొందించిన న్యూ ఆర్ఓఆర్ రిజిష్టర్‌ల ఆధారంగా ఆయా గ్రామాల పహాణీ రికార్డులను పోల్చే ప్రక్రియ పూర్తయ్యింది. ఈ రికార్డుల పరిశీలనలో పెద్ద సంఖ్యలో తప్పులను గుర్తించారు. ప్రధానంగా పహాణీలో భూములున్నట్లుగా నమోదయిన వారికి, క్షేత్రస్థాయిలో భూములు లేకపోవడం, రికార్డుల్లో ఒక సర్వే నంబర్‌లో భూములుంటే, క్షేత్రస్థాయిలో వేరేచోట కలిగి ఉండడం వంటి లోపాలను గుర్తించారు. అదేవిధంగా ప్రభుత్వ భూములున్న సర్వే నంబర్లలో రికార్డుల ప్రకారం ఉండాల్సిన భూమి పహాణీల్లోకి వచ్చేసరికి గాయబ్ అయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు గుర్తించిన సమాచారం మేరకు జిల్లాలో ఇలాంటి లొసుగులతో కూడిన 1,32,000 తప్పులను గుర్తించారు. వీటిని సరిచేయాలనే ఉద్దేశంతోనే రైతులకు ఇబ్బంది కలగకుండా వారి ఇళ్లవద్దకే వెళ్లి వాస్తవ వివరాలను నమోదు చేయాలని, ఇంటింటి సర్వేకు శ్రీకారం చుట్టారు.

సర్వేతో కొలిక్కి రానున్న ప్యూరిఫికేషన్

జిల్లాలో తాజాగా చేపట్టిన ఇంటింటి సర్వేతో రెవెన్యూ భూముల ప్యూరిఫికేషన్ ప్రక్రియ కొలిక్కి రానుంది. ఇప్పటికే ఆయా గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను మాన్యువల్‌గా సిద్ధం చేసుకున్న అధికారులు ఇంటింటికీ వెళ్లి ఆయా రైతుల వద్ద ఉన్న భూముల వివరాలు, రికార్డులను పరిశీలిస్తారు. ఆ వివరాలతో తమవద్ద ఉన్న రికార్డులను సరిపోల్చుకుంటారు. రైతుల వద్ద ఉన్న రికార్డులు, అధికారుల వద్ద ఉన్న రికార్డులు సక్రమంగా ఉంటే ఆ వివరాలు, ఏవైనా తేడాలుంటే వాటిని గుర్తించి నమోదు చేస్తారు. ఇళ్ల వద్ద సర్వే పూర్తయినట్లు ప్రభుత్వ సూచికలతో ఉన్న స్టాంపుని అతికిస్తారు.

తేడాలొస్తే భూముల కొలతే

సర్వేలో తేడాలొస్తే ఆయా రైతులకు సంబంధించిన భూములకు క్షేత్రస్థాయిలో మళ్లీ సర్వే నిర్వహించి, నిగ్గుతేలుస్తారు. ఏ సర్వే నంబర్‌లో తేడా వస్తే ఆ సర్వే నంబర్‌ని ఆసాంతం మళ్లీ కొలిచి పక్కాగా రికార్డుల్లో నమోదు చేస్తారు. ప్రధానంగా పహాణీల్లో భూములుండి క్షేత్రస్థాయిలో లేకపోవడం, క్షేత్రస్థాయిలో భూములుండి రికార్డులకు ఎక్కకపోవడం, వారసత్వంగా వచ్చిన భూములను వారసులే ఖాస్తులో ఉన్నా, వాటికి సంబంధించిన రికార్డులను నిర్వహించలేక పోవడం వంటి సమస్యలే జిల్లాలో ఎక్కువగా నమోదవుతున్నాయి.

ప్రజలు చైతన్యవంతమైతేనే ప్రక్రియ విజయవంతం

భూ రికార్డుల ప్యూరిఫికేషన్ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రజలు కూడా అందుకు పూర్తిస్థాయిలో సహకరించాల్సి ఉంది. ఇంటింటి సర్వేలో భాగంగా ఇళ్ల వద్దకు వస్తున్న రెవెన్యూ అధికారులకు తమ భూముల వివరాలను సమగ్రంగా అందజేసి, వాస్తవ పరిస్థితిని రికార్డుల్లో నమోదయ్యేలా చూడాలి. అధికారులు సర్వేకు వచ్చినప్పుడు అందుబాటులో లేకపోతే, మరోసారి వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుంది. రైతులంతా ఎవరికి వారు తమ భూముల వివరాలను వారసత్వంగా వచ్చినవి, మధ్యలో కొనుగోలు చేసినవి, రికార్డుల్లోకి ఎక్కినవి, సాదాగా కొనుగోలు చేసి రికార్డుల్లో పేర్లు మార్చుకోని వివరాలను తెలియజేస్తే ప్రక్రియ సులువుగా సాగుతుందని అధికారులు చెబుతున్నారు. తేడాలొస్తే చివరగా ఆయా వ్యక్తులు, సంస్థలతో కలిసి జాయింట్ సర్వే నిర్వహించి ఆవివాదాన్ని తేల్చనున్నారు. సర్వే పూర్తయిన తర్వాత వివరాలను ఆన్ లైన్ చేయడంతో పాటు, ఈ-పాసుపుస్తకాలను రైతులకు అందించనున్నారు.

ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి



కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన రెవెన్యూ రికార్డుల ప్యూరిఫికేషన్ లో భాగంగా చేపట్టిన ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి. పట్టాదారులంతా తమ వద్ద ఉన్న వివరాలను సర్వేకు వచ్చే అధికారులకు చూపించి, నమోదు చేయించుకోవాలి. సర్వే సమయంలో ఇళ్లవద్ద ఉంటే జాప్యం లేకుండా కొనసాగుతుంది. సర్వే పూర్తయ్యాక అన్ని వివరాలు వెబ్‌సైట్‌లో ఉంచుతాం. రైతులందరికీ ప్రభుత్వ సూచనల మేరకు ఈ-పాస్ పుస్తకాలు అందిస్తాం.

- కె.వెంకటేశ్వర్లు, డీఆర్వో



భూత్పూర్, కోయిలకొండల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

ప్రమాదాల బైపాస్

డేంజర్‌గా మారిన పెబ్బేరు బైపాస్ రోడ్లు

- జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు
- మలుపులు ఉండడమే కారణం
- మూడేళ్లలో 40 మందికి పైగా మృతి
- వందల మందికి గాయాలు



ప్రమాదకర మలుపుతో ఉన్న పెబ్బేరు మొదటి బైపాస్ రోడ్డు

వనపర్తి/పెబ్బేరు: 44వ జాతీయ రహదారిపై ఇతర రాష్ట్రాలకు చెందిన వారు తమ తమ స్వంత వాహనాలలో ప్రయాణిస్తూ ఉంటారు. కాగా పెబ్బేరు పట్టణంలోకి వెళ్లడానికి అనుగుణంగా రెండు బైపాస్ రోడ్లను ఏర్పాటు చేశారు. ఎక్కువగా సమీప గ్రామాల ప్రజలు తమ అవసరాల నిమిత్తం, విద్యార్థులు పాఠశాల, కళాశాలలకు వెళ్లడానికి ఈ బైపాస్‌ల గుండా ప్రయాణిస్తుంటారు. ఇక జాతీయ రహదారిపై నిత్యం వేల సంఖ్యలో చిన్న, పెద్దా వాహనాలు తిరుగుతుంటాయి. అయితే జాతీయ రహదారి నాణ్యతతో విశాలంగా ఉండడం వల్ల ఈ వాహన దారులు త్వరగా గమ్య స్థానాలకు చేరుకోవాలన్న ఆదుర్దాతో అత్యంత వేగంగా వెళ్తుంటారు. అయితే ఈ బైపాస్ రోడ్ల దగ్గర కొంత మేరకు మలుపులు ఉండడం... కొత్తగా వచ్చే వాహన దారులకు తెలియదు. దీంతో రోడ్డు అంతా భాగానే ఉందని వేగంగా రావడం బైపాస్ రోడ్లను దాటుతున్న వారిపైకి దూసుకెళ్లడం చేస్తున్నారు. మరోవైప హైవే నిర్మాణంలో లోపాలు ఉండటం, సర్వీస్ రోడ్లు లేకపోవడం, అలాగే 44వ జాతీయ రహదారిపై వేగం పెరగడంతో అదే తరహాలో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఎంతోమంది ప్రమాదాలకు గురై ప్రాణాలు వదులుతున్నారు. ఈ విధంగా పెబ్బేరు మండలంలో తోమాలపల్లి గ్రామం నుంచి రంగాపురం కృష్ణా బ్రిడ్జీ వరకు దాదాపు 6 డెత్ స్పాట్స్‌గా మారాయి. నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే చాలా మంది చనిపోవడం, మరికొందరు గాయాల పాలై వికలాంగులుగా మారడం జరిగాయి. దీంతో రోడ్డెక్కాలంటేనే జనం వణికిపోతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ఏ రూపంలో వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.

మాజీ మంత్రి డీకే అరుణ.. కలెక్టర్ శ్రీదేవిలు సైతం...

పెబ్బేరు మండల పరిధిలో తోమాలపల్లి గ్రామం నుంచి రంగాపూర్ వరకు 44వ జాతీయ రహదారి 20 కిలో మీటర్లు విస్తరించి ఉంది. అయితే పేబ్బేరు పట్టణంలోకి వెళ్లే ఇరువైపులా ఉన్న బైపాస్‌ల వద్ద సర్వీస్ రోడ్లు, ఫ్లై ఓవర్‌లు నిర్మించక పోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేపుకుంటున్నాయి. దీని వల్ల గడిచిన మూడేళ్లలో దాదాపు 40 మంది మృత్యువాత పడ్డారు. వంద మంది వరకు గాయాల పాలయ్యారు. ఇక గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ మంత్రిగా ఉన్నపుడు ఆమె ప్రయాణిస్తున్న వాహనం తోమాలపల్లి వద్ద డివైడర్‌ను ఢీకొనగా, తృటిలో ప్రమాదం తప్పింది. ఇక గత ఏడాది అక్టోబర్ 8న కర్నూల్ వైపు ఉన్న బైపాస్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ శ్రీదేవి వాహనం, రోడ్డు దాటుతున్న ఆటో ఢీ కొన్నాయి. అయితే కలెక్టర్ ఈ ప్రమాదంలో క్షేమంగా బయట పడింది.

రోడ్డుపై అవగాహన కల్పించాలి..



జాతీయ రహదారిని విస్తరించారు కానీ రోడ్డుపై అవగాహన కల్పించలేదు. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు వాహనదారులకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవు. వెంటనే వాహనదారులకు, ప్రజలకు రోడ్డుపై అవగాహన కల్పించాలి. అప్పుడే ప్రమాదాలు నివారించగలం.

- ఎద్దుల సర్వారెడ్డి, పెబ్బేరు

అండర్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేయండి



తోమాలపల్లి గ్రామం వద్ద అండర్ ప్రాసెసింగ్ లేకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. గ్రామం మొత్తం ఒకవైపు ఉండగా మరో వైపు పంటపొలాలు ఉండడం వల్ల నిత్యం గ్రామస్తులు, ప్రజలు రోడ్డు దాటడానికి వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. వెంటనే తోమాలపల్లి వద్ద అండర్ ప్రాసింగ్ ఏర్పాటు చేసి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలి.

- శ్రీనివాసులు, తోమాలపల్లి

- స్వచ్ఛభారత్, స్వచ్ఛతెలంగాణ పూర్తి చేయాల్సిందే..!
- ఉత్తర్వులు జారీ చేసిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి

మున్సిపాలిటీ ఖాతాలు ఫ్రీజ్

జడ్చర్ల : అర్బన్ లోకల్ బాడీ (నగరపంచాయతీ, మున్సిపాలిటీ)ల ఖాతాలను ఫ్రీజ్ చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. అందుకు సంబందించిన ఉత్తర్వులను అర్బన్ లోకల్ బాడీలతో పాటు ట్రెజరీ కార్యాలయాలకు జారీ చేశారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛతెలంగాణ కార్యక్రమాన్ని అసంపూర్తిగా చేపట్టిన నగరపంచాయతీలు, మున్సిపాలిటీలకు ఈ ఉత్తర్వులను సోమవారం జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 అర్బన్ లోకల్ బాడీలుండగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బాదేపల్లి, నారాయణపేట, ఐజ, గద్వాల, వనపర్తి మున్సిపాలిటీలున్నాయి. ఆగస్టు 15లోగా స్వచ్ఛభారత్, స్వచ్ఛతెలంగాణలో భాగంగా నిర్దేశించిన వ్యక్తిగత మురుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయనందున ఖాతాలను ఫ్రీజ్ చేస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. బాదేపల్లి పరిధిలో 1027 టార్గెట్ ఉండగా 706 వ్యక్తిగత మురుగుదొడ్ల నిర్మాణం పూర్తి అయ్యాయి. నారాయణపేట పరిధిలో 2523 టార్గెట్ ఉండగా 1038 నిర్మాణాలు పూర్తి కాగా 323 నిర్మాణాలు మొదటిదశలో ఉన్నాయి. 1162 నిర్మాణాలు ప్రారంభం కాలేదని అధికారులు తెలిపారు. ఐజ నగరపంచాయతీలో 2102 టార్గెట్ ఉండగా 1336 నిర్మాణాలు పూర్తికాగా, 866 నిర్మాణాలు పూర్తికాలేదని, అలాగే వనపర్తి మున్సిపాలిటీలో 1255 టార్గెట్ ఉండగా 1080 నిర్మాణాలు పూర్తి అయ్యాయని, 56 నిర్మాణాలు ప్రారంభంకాలేదని అధికారులు వివరించారు. కేవలం సిబ్బంది వేతనాలు చెల్లింపులకు మాత్రమే ఫ్రీజింగ్ లేదని ఉత్తర్వులో పేర్కొన్నారు.



బాదేపల్లి నగరపంచాయతీ పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న స్వచ్ఛతెలంగాణ ప్రత్యేక అధికారి(ఫైల్)